TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

**మంచిమాట**

దేవాలయాలలో విగ్రహాలలోకాక
నిరుపేదలలో బలహీనులలో
ఆపన్నులలో భగవంతుడిని
దర్శించేవారంటేనే దేవుడికి ఇష్టం.
సాటిమనిషికి సాయం చేయనివాడు
భగవంతుడిని బంగారుపూలతో
పూజించినా వ్యర్థమే.

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 24 | గురువారం, ఫిబ్రవరి 26, 2026, | పేజీలు - 08 | వెల : 4/-

## కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్

# విచారణ వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్ :** ఆసియాలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం అయిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో భారీ అవినీతి జరిగిందంటూ ప్రస్తుత రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర సమా చారాన్ని సేకరించేందుకు జస్?స్ పీసీ ఘోష్ నేతృత్వంలో రేవం త్ రెడ్డి సర్కార్ కమిషన్ ఏర్పాటు చేసింది. ఆ కమిషన్ కాళేశ్వరం ప్రాజెక్టును పరిశీలించి.. రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని నెలల క్రితమే నివేదికను సమర్పించింది. ఆ నివేదికలో కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోవడంలో మాజీ సీఎం కేసీఆర్, రాష్ట్ర మాజీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు సహా పలువురు ప్రత్యక్షం గా, పరోక్షంగా పాత్ర ఉందని కమిషన్ ఆరోపించింది. ఈ నేపథ్య ంలోనే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ అంతా తప్పుడు నివేదిక ఇచ్చిం దని.. ఆ రిపోర్ట్‌ను రద్దు చేయాలంటూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు.. ఐఏఎస్ స్మితా సబర్వాల్.. మాజీ సీఎస్ ఎస్‌కే జోషి సహా పలువురు వేర్వేరుగా గతంలోనే తెలంగాణ హైకో ర్టులో పిటిషన్లు




దాఖలు చేశారు. ఈ క్రమంలోనే ఆ పిటిషన్లపై బుధవారం రోజున తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ సందర్భంగా హరీష్ రావు తరఫున సుప్రీంకోర్టు లాయర్ సుందరం వాదనలు వినిపించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తమకు ఉన్న పరిధిని దాటి మరీ వ్యవహరించిందని లాయర్ సుందరం వాదించారు. కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ చట్టం ప్రకారం ఈ జస్టిస్ పీసీ ఘోష్ రిపోర్ట్ చెల్లదని కోర్టుకు విన్నవించారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ కుంగిపోతే రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిందని.. అయితే అక్కడ ఏం జరిగిందో పరిశీలించి కమిషన్ నివేదిక ఇవ్వాలని.. ఆ బాధ్యత మాత్రమే కమిషన్‌పై ఉంటుందని పేర్కొన్నారు. కానీ పీసీ ఘోష్ కమిషన్ తన పరిధి దాటి రిపోర్ట్ ఇచ్చిందని తెలిపారు. అందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు చెల్లదని.. దాన్ని రద్దు చేయాలని వాదనలు వినిపించారు. లాయర్ సుందరం వాదనలు విన్న హైకోర్టు.. ఈ వ్యవహారంలో తదుపరి విచారణను ఈనెల 27వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు.. ఎల్లుండి (ఫిబ్రవరి 27వ తేదీన) కేసీఆర్ తరఫున లాయర్ శేషాద్రి నాయుడు హైకోర్టులో వాదనలు వినిపించనున్నారు.

## మ్యూల్ అకౌంట్లపై తెలంగాణ

# పోలీసుల ఉక్కుపాదం

**- వేల ఖాతాలకి పోలీసుల చెక్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 25 :** తెలంగాణ పోలీసులు ఆపరేషన్ క్రాక్‌డౌన్ ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా సైబర్ క్రైమ్‌పై 16 జిల్లాల్లో ఒకేసారి ఈ భారీ ఆపరేషన్ చేపట్టారు. మ్యూల్ బ్యాంక్ ఖాతాలపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ఫోకస్ పెట్టారు. 2025లో రాష్ట్రంలో 4,775 మ్యూల్ అకౌంట్లు ఉన్నట్లు గుర్తించారు. (బుధవారం) ఆపరేషన్‌లో 1,888 అనుమానాస్పద ఖాతాలకి సైబర్ సెక్యూరిటీ అధికారులు




బ్యూరో చెక్ పెట్టారు. ఈ క్రమంలోనే137 బ్యాంక్ బ్రాంచ్‌ల్లో సోదాలు చేశారు. దేశవ్యాప్తంగా 9,431 క్రైమ్ లింకులు ఉన్నట్లు వెల్లడించారు. తెలంగాణలోనే 782 కేసులతో మ్యూల్ అకౌంట్లుకు ఈ సంబంధం ఉందని వివరించారు. 137 పోలీస్ టీమ్స్ 512 మంది సిబ్బందితో ఈ సోదాలు నిర్వహించారు. కొన్ని బ్రాంచ్‌ల్లో వందల సంఖ్యలో మ్యూల్ ఖాతాలు ఉన్నట్లు గుర్తించారు. సుల్తాన్ బజార్‌లో ఒకే అకౌంట్‌కు 496 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. సూర్యాపేటలో 4 బ్రాంచ్‌లలో 298 అనుమానాస్పద ఖాతాలు, చిన్న బ్యాంకులు ను+ూ కోసం నేషనల్ బ్యాంకుల సిస్టమ్ విని యోగించినట్లు పరిశీలనలో తేలిందన్నారు. సరైన వెరిఫికేషన్ లేకపోవడంతో సైబర్ నేరగాళ్ల మ్యూల్ అకౌంట్స్‌తో దందాలకు పాల్పడుతున్నారని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు పేర్కొన్నారు

# కుమ్మెర ఘటనపై కేటీఆర్ ఆగ్రహం


## నిందితులు ఏ పార్టీ వారైనా వదలొద్దు

**నాగర్‌కర్నూల్ జిల్లా :** కుమ్మెర జాతరలో రెండేళ్ల చిన్నారి మృతి చెందిన ఘటనపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఈ దారుణానికి ఒడిగట్టిన వారు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా సరే, ప్రభుత్వం వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కేటీఆర్, నాగర్ కర్నూల్‌లోని అంబేడ్కర్ కూడలిలో గ్రామస్థులు చేపట్టిన నిరసనలో పాల్గొని తన మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, సమాజం తలదించుకోవాల్సిన ఘటన ఇదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పసిగుడ్డుకు కులం అంటే ఏంటో తెలుసా? మతం అంటే ఏంటో తెలుసా? అంత చిన్నారిని పొట్టనబెట్టుకోవడానికి మనసు ఎలా వచ్చింది? అని ఆయన ప్రశ్నించారు. నేటి కాలంలో కూడా కులం పేరుతో ఇలాంటి దాడులు జరగడం అత్యంత విచారకరమని, ఇది తెలంగాణలో పెరుగుతున్న హత్యా రాజకీయాలకు నిదర్శనమని ఆయన విమర్శించారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఎనిమిది మందిని వెంటనే అరెస్ట్ చేయాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని కోరారు. 'పసిగుడ్డు ముఖం చూసి తండ్రిని వదలిపెట్టమని ప్రాధేయపడ్డ.. వదలకుండా కాలితో ఆ పాపను తన్నితే చనిపోయింది. యూనిఫామ్‌కి విలువ లేకుండా హంతకులను కాపాడే ప్రయత్నం పోలీసులు చేస్తున్నారు. రెండు నెలల పసిగుడ్డుకు కులం తెలుసా..?, మనుషులను చిన్నచూపు చూసి దర్శనానికి రానివ్వకుండా చేయడం ఘోరం. హంతకులు ఎవరైనా.. ఏ పార్టీవారైనా కచ్చితంగా శిక్షించాల్సిందే. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిది మందిని అరెస్టు చేయాల్సిందే. శిక్షపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ ఘటనపై స్పందించాలి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాల్సిందే. పొత్తిళ్లలోని పసిగుడ్డును హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాల్సిందే. న్యాయం జరిగేదాకా పోరాటం ఆపకండి. దుర్మార్గులను శిక్షించేదాకా వదిలిపెట్టొద్దు. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిదిమందిపై హత్యానేరం



మోపకపోతే శాసనసభలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తాం. బాధిత కుటుంబాన్ని కంటికి రెప్పల కాపాడుకుంటాం. కులం, మతం లేదు.. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా మేం అండగా ఉంటాం' అని కేటీఆర్ భరోసా కల్పించారు. తప్పు చేసిన వారికి ఏ రాజకీయ నాయకుడు కూడా అండగా నిలవకూడదని, వారిని కాపాడే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. నిందితులకు చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చూడాలని ఆయన అధికారులను కోరారు. చివరగా, చిన్నారిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ. 1 కోటి పరిహారం ప్రకటించాలని, అలాగే ఆ ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో వాతావరణ అలర్ట్..




**హైదరాబాద్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరియు ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఇప్పటికే ఏపీ, తెలంగాణలోని పలు జిల్లాల్లో చిరుజల్లులు కురుస్తుండగా, రాబోయే మూడు రోజుల పాటు వాతావరణం ఎలా ఉండబోతుందో వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. ముఖ్యంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరి ంచారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి:ఆం( ధప్రదేశ్ విషయానికి వస్తే, వాతావరణంలో మార్పులు జిల్లాను బట్టి వేర్వేరుగా ఉండనున్నాయి. దక్షిణ కోస్తాలో బుధవారం ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే, గురు మరియు శుక్రవారాల్లో మాత్రం వాతావరణం పొడిగానే ఉంటుందని అంచనా. ఇక ఉత్తర కోస్తా ఆంధ్ర, యానాం ప్రాంతాల్లో వర్షాల కంటే ప్రభావం ఎక్కువగా ఉండేలా కనిపిస్తోంది.

## ప్రభుత్వ బడికి సరికొత్త రూపం తెచ్చారు

## ఆ మాస్టారుపై మంత్రి లోకేశ్ ప్రశంసలు

**అమరావతి, ఫిబ్రవరి 25 :** కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం సగరపేటలో మోడల్ ప్రైమరీ స్కూల్ ఎస్జీటీ పీవీవీ. సత్యనారాయణ మాస్టారు బడి బాగు కోసం చేస్తున్న కృషి అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రశంసలు కురిపించారు. సొంత నిధులు దాదాపు రూ. 10 లక్షలు, దాతల విరాళాలు రూ. 1.80 లక్షలతో కార్పొరేట్ స్కూలుని తలదన్నేలా తీర్చిదిద్ది స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.



పాఠశాల రూపురేఖలను పూర్తిగా మార్చేశారు. క్లాసు రూమ్‌లో టైల్స్, గ్రౌండ్ ఫ్లోరింగ్, పెయింటింగ్, వాల్ రైటింగ్, కాంపౌండ్ వాల్ రంగులతో కొత్తందాలు సంతరించుకునేలా చేశారని కీర్తించారు. నాలుగు కంప్యూటర్లతో డిజిటల్ క్లాస్ రూం, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయుల సహకారంతో వచ్చే విద్యా సంవత్సరంలో 64 మంది పిల్లలు కొత్తగా బడిలో చేరుస్తున్న మీ అంకితభావానికి హ్యాట్సాఫ్ అన్నారు. ఈ పాఠశాల అభివృద్ధికి అన్నివిధాలా సహాయం అందిస్తున్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## టీజీఎస్ఆర్టీసీలో మరోసారి


# సమ్మె సైరన్




**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మరోసారి సమ్మె సైరన్ మోగే అవకాశం కనిపిస్తోంది. కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మరోసారి పోరుబాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభించకపోవడంతో.. జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేయాలని నిర్ణయించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, జీతాల పెంపు, పెండింగ్ బకాయిల విడుదల సహా పలు డిమాండ్లపై కార్మికులు పోరుబాటకు సిద్ధమవుతున్నారు. జేఏఆస్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద వేలాది మంది కార్మికులు ధర్నా చేశారు. మార్చి 13 తేదీలోపు డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మె నోటీసు ఇవ్వటంతో పాటు మార్చి 18 తర్వాత స్ట్రైక్ చేస్తామని సర్కార్‌ను హెచ్చరించారు. ప్రధాన డిమాండ్లు ఇవే..కాగా, కార్మికులు ప్రధానంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని గత కొన్నేళ్లుగా కోరుతున్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కొత్త పే రివిజన్ కమిషన్ నివేదికను అమలు చేసి, పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలను పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో నిలిపివేసిన డీఏలు, పీఎఫ్, ఇతర పెండింగ్ బకాయిలను వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని.. సంస్థలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో పాటు, డ్రైవర్లు, కండక్టర్లపై పెరుగుతున్న పని ఒత్తిడిని తగ్గించాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో సర్కార్ నుంచి సానుకూల స్పందన రాకపోవటంతో సమ్మెకు వెళ్లాలని భావిస్తున్నారు. కాగా, ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే.. ఆర్టీసీ బస్సుల్లో నిత్యం ప్రయాణించే లక్షలాది మంది కార్మికులకు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, నిత్యం ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకు వచ్చే సామాన్యులు తీవ్రంగా ఇబ్బందులు పడే ఛాన్సుంది. ప్రభుత్వం ఈలోపే స్పందించి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# యూట్యూబర్ అన్వేష్‌కు షాక్

## లుకౌట్ నోటీసులు జారీ చేసిన పోలీసులు



**హైదరాబాద్ :** ప్రముఖ ట్రావెల్ యూట్యూబర్ అన్వేష్ కు పోలీసులు షాక్ ఇచ్చారు. గత కొంతకాలంగా వివాదాల్లో ఉంటున్న అన్వేష్‌పై తాజాగా పంజాగుట్ట పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. అంటే, అతను విదేశాల నుంచి భారత్‌కు రాగానే విమానాశ్రయంలోనే అదుపులోకి తీసుకునే అవకాశం ఉంటుంది. అసలు ఏం జరిగింది? గతేడాది అన్వేష్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో హిందూ దేవతలు మరియు భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వీడియోలు విడుదల చేశారు. దీనిపై సినీ నటి, సామాజిక కార్యకర్త కరాటే కల్యాణి తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పంజాగుట్ట పోలీసులు అప్పట్లోనే అన్వేష్‌పై కేసు నమోదు చేశారు. విదేశాల్లో ఉంటూ వీడియోలు:విశాఖపట్నానికి చెందిన అన్వేష్ ప్రస్తుతం మన దేశంలో లేరు. ఆయన వివిధ దేశాలు తిరుగుతూ అక్కడి విశేషాలను వీడియోలు తీసి యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తుంటారు. అయితే, కేసు నమోదైనప్పటికీ ఆయన పోలీసుల విచారణకు అధికారులు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. పోలీసుల చర్య:చట్టపరమైన విచారణ నుంచి తప్పించుకోకుండా ఉండేందుకు పోలీసులు ఈ లుకౌట్ నోటీసులను జారీ చేశారు. దీనివల్ల దేశంలోని అన్ని విమానాశ్రయాల అధికారులకు సమాచారం అందుతుంది. అన్వేష్ ఎప్పుడు ఇండియాలో అడుగుపెట్టినా వెంటనే పోలీసులకు సమాచారం అందుతుంది. భక్తుల మనోభావాలతో ఆడుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నారు.

## భారత్‌తో కలిసి ఇజ్రాయెల్ షడ్భుజి కూటమి..

# పాకిస్థాన్ ఆందోళన

**- ప్రధాని పిరికితనం ప్రదర్శిస్తున్నారని కాంగ్రెస్ ఎద్దేవా**



**న్యూ ఢిల్లీ :** భారత్, ఇజ్రాయెల్‌లు బలమైన, బహుముఖ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో చర్చల కోసం తాను ఎదురు చూస్తున్నానని తెలిపారు. బుధవారం నుంచి రెండు రోజులపాటు భారత ప్రధాని మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు ముందు మోదీ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నెతన్యాహు ఆహ్వానం మేరకు ఇజ్రాయెల్ పర్యటన : మోదీతన పర్యటన భారత్, ఇజ్రాయెల్ మధ్య ఉన్న శాశ్వత బంధాలను మరింత బలోపేతం చేస్తుందని మోదీ అభిప్రాయపడ్డారు. వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం కొత్త లక్ష్యాలను నిర్దేశిస్తుందని పేర్కొన్నారు. స్థిరమైన, సంపన్నమైన భవిష్యత్తు కోసం ఇరు దేశాల ఉమ్మడి దృక్పథాన్ని ముందుకు తీసుకువెళుతుందని తాను విశ్వసిస్తున్నానని అన్నారు. తన ప్రియమైన స్నేహితుడు నెతన్యాహు ఆహ్వానం మేరకు ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నానని తెలిపారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 4
గురువారం,
ఫిబ్రవరి 26, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# సింగరేణి కొత్తగూడెం ఏరియాలో ఉన్న కార్మికుల సమస్యలపై జిఎం ఆఫీస్ నందు జి.ఎంకు మెమరాండం అందజేసిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ మరియు ఐఎన్టీయూసీ నాయకులు





**నమస్తే భారత్ (ప్రతినిధి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ప్రశాంత్ ఫిబ్రవరి 25)** కొత్తగూడెం ఏరియాలో కార్మికుల సమస్యల పరిష్కారం కొంకు సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఏం శాలెం రాజును కలిసి మెమొరండం అందజేసిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఐఎన్టీయూసీ నాయకులు, ముఖ్యంగా కొత్తగూడెం ఏరియాలో అండర్ గ్రౌండ్ లో చేయుచున్న జనరల్ అసిస్టెంట్లను సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లుగా త్వరగా ఏరియాలో 150 నుండి 200 వరకు సర్ఫేస్లో వచ్చే విధంగా చూడాలి, కొత్తగూడెం ఏరియాలోని రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు ఖాళీ చేసిన క్వార్టర్లలో రేకులు మరియు డోర్లు తీయుచున్నారు, వాటిని తీయకుండా చూడాల, కొత్తగూడెం ఏరియాలోని, రామవరం నందు బ్యాంకు సౌకర్యం మరియు షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి. సింగరేణి సంస్థ నందు పనిచేయుచున్న ఉద్యోగులకు రిటైర్మెంట్ అయిన రోజునే వారికి వచ్చే అన్ని బెనిఫిట్స్ ఇచ్చే విధంగా చూడాలి,వివిధ ఏరియాలకు డిప్యూటేషన్ మీద వెళ్లిన ఆపరేటర్లు, టెక్నీషియన్స్, తదితర డెసిగ్నేషన్ ఉద్యోగులను వెంటనే వి.కే.సి.ఎం, కు తీసుకువచ్చే ఏర్పాటు చేయాలి, కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, ఓపెన్ కాస్ట్, మరియు డిపార్ట్మెంట్లలో మ్యాన్ పవర్ తక్కువగా ఉన్నందున ఉద్యోగులను భర్తీ చేయాలి, కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్షాప్ నందు జూనియర్ అసిస్టెంట్ ( క్లర్క్) ఒక్కరే ఉండడం వల్ల స్టోర్స్, మ్యాన్ వే ఆఫీస్ వర్క్, చేయడం ఇబ్బందికరంగా ఉంద, ఉద్యోగులకు రావలసిన ఇంక్రిమెంట్స్, బెనిఫిట్స్, మరియు రిటైర్డ్ అయిన ఉద్యోగుల బెనిఫిట్స్ రావడానికి ఇబ్బందికరంగా ఉంది కావున ఇద్దరు క్లర్కులను ఏర్పాటు చేయగలరు,ఏరియా వర్క్ షాప్ నందు క్యాంటీన్ బిల్డింగ్ లేకపోవడంతో ఉద్యోగులకు అసౌకర్యంగా ఉంది కావున త్వరగా క్యాంటీన్ బిల్డింగ్ ఏర్పాటు చేయాలి, కార్మికులకు ఖాళీగా ఉన్న ప్లేస్లలో ప్రమోషన్ ఇచ్చే విధంగా చూడాలి. ప్రమోషన్ రావలసిన కార్మికులకు త్వరగా ఇచ్చే విధంగా చూడాలి, పైన తెలిపిన సమస్యలను జి.ఎం సానుకూలంగా స్పందించి త్వరగా పరిష్కరిస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బూటిక రాజేశ్వరరావు, తీగల క్రాంతి కుమార్, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, గోపి కుమారస్వామి, ఎండి సత్తార్ పాష, ఈ మోహన్ రెడ్డి, కె నటరాజ్, మల్లికార్జునరావు, పి నాగేశ్వరరావు, భాను కమల్, కిషోర్ , రవీందర్సెంట్రల్ మెంబర్స్ మరియు బ్రాంచ్ కమిటీ మెంబర్స్ ఎం కొమురయ్య, పోశం శ్రీనివాస్, జల్లి కిరణ్, శ్రీనివాస్, కలవాల శ్రీనివాస్, డి. శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్, కట్ట నరసింహారావు, కే కుమార్, గులం గౌస్, పూర్ణ, వినయ్, ఎర్రబల్లి ఈశ్వర్, నాయకులు కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడెం ఏరియా సింగరేణి జిఎం షాలెం రాజు కు 5-ఇంక్లైన్, మాయాబజార్ గ్రామస్తులు వినతి పత్రం



**నమస్తే భారత్ (ప్రతినిధి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ప్రశాంత్ ఫిబ్రవరి 25)**
ధన్బాద్ గ్రామపంచాయతీ 5-ఇంక్లైన్, మాయాబజార్ సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్ కలిసి
1.సిఎస్సార్ నిధులు తక్షణమే విడుదల చేయాలి
2.DLR ఉద్యోగ అవకాశాలు
5-ఇంక్లైన్, మాయాబజార్ గ్రామస్తులకు కేటాయించినటువంటి ఇంటి స్థలాలు సర్వేనెంబర్ 143 గంగా హుస్సేన్ బస్తి కొత్తగూడెం పరిధి రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీరు, స్ట్రీట్ లైట్లు మొదలగు వసతులు తక్షణమే కల్పించాలని కోరడం జరిగింది. ఈ విషయాలపై సింగరేణి ఏరియా జిఎం షాలెం రాజు సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది.

# పచ్చదనం పెంపొందితేనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు

**- వనప్రేమి గోక రామస్వామి**




**ఖానాపురం ఫిబ్రవరి25 (నమస్తే భారత్ ) :**
పచ్చదనం పెంపొందితేనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు వనప్రేమి గోక రామస్వామి అన్నారు.
ఖానాపురం మండలం బుధరావుపేట
తెలంగాణ ఆదర్శ పాఠశాలలో "ఎక్స్పర్ట్ టాక్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వనప్రేమి గోక రామస్వామి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక ఉపన్యాసం అందించారు.ఈ సందర్భంగా గోక రామస్వామి మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాల్సిన అవసరంపై వివరించారు. ప్రకృతి మన జీవనాధారం అని, పచ్చదనం పెంపొందితేనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా తాను తయారు చేసిన సబ్బు బిళ్ళలపై ప్రముఖుల కళారూపాలను చెక్కిన ప్రత్యేక నమూనాలను ప్రదర్శించారు. సృజనాత్మకత, కృషి, పట్టుదల ఉంటే సాధారణ వస్తువులకే విలువ పెంచవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. తన కళారూపాల వెనుక ఉన్న ఆలోచన, శ్రమ, సామా జిక సందేశాన్ని వివరించి విద్యార్థులను ఆకట్టుకున్నారు.

పాఠశాల ప్రిన్సిపల్ పెరుక సునీత అధ్యక్షత వహించి, ముఖ్య అతిథిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాసుల రవికుమార్, మల్లికార్జున్, సయేరా, రాజేందర్, రాజ్ కుమార్, రాజేంద్ర ప్రసాద్, వేణు, నర్సయ్య చారి, విగ్నేశ్వర్, పద్మావతి, వసీం, జేవియర్, రాధిక, నిర్మల తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని సందేహాలు అడిగి నివృత్తి చేసుకున్నారు.

# ఉచిత వైద్య శిబిరం



**నమస్తే భరత్,,రిపోర్టర్ లక్ష్మణ్,, తేదీ 25/02/2026 ,నారాయణపేట జిల్లా**
, నావీ×ఖీ ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నర్వ మండలం పాతర్చెడ్ గ్రామంలో రైతు వేదికలో ఉచిత వైద్య శిబిరం లో దాదాపు 200 కు పైగా ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు తీసుకోవడం జరిగింది రోగులను పరీక్షించి డాక్టర్ పృధ్విరాజ్ గారు రోగులను చూశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పృధ్విరాజ్, శ్యాంసన్ సార్ జిల్లా కోఆర్డినేటర్ హాజమ్మ గారు, గ్రామ సర్పంచ్ నా లింగమ్మ గారు మండల కోఆర్డినేటర్ ం పాల్ గారు, నర్సింలు గారు, ఫార్మసిస్ట్ పద్మ గారు, పాల్గొన్నారు. నావీ×ఖీ సమస్త స్టాప్ ప్రజలకు బిపి, షుగర్ టెస్ట్ లు చేశారు, ఈ కార్యక్రమంలో సంస్థ హెల్త్ వర్కర్స్ వై, లక్ష్మి సల్వమ్మ, కళావతి, జయమ్మ, నిర్మల, ప్రమీల సత్యమ్మ వెంకటేశ్వరమ్మ అంజమ్మ అశ్విని అంజమ్మ పాల్గొన్నారు

# బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలి

**- జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి**
**- రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు**
**-- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**











**ఫిబ్రవరి 25, 2026 -- నిర్మల్:**
జిల్లాలో బాల్యవివాహాలు, మాదక ద్రవ్యాల వినియోగం, రోడ్డు ప్రమాదాలు వంటి సామాజిక సమస్యలను సమూలంగా నిర్మూలించేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి మాదక ద్రవ్యాల నిర్మూలన, బాల్యవివాహాల నివారణ, లింగ నిర్ధారణ పరీక్షల నిషేధం అమలు, రహదారి భద్రత, బాల కార్మికుల సంరక్షణ, మున్సిపల్ అంశాలపై ఆమె సమీక్ష నిర్వహించారు.బాల్యవివాహాలపై కఠిన చర్యలుగత సంవత్సరం 45, ఈ ఏడాది ఇప్పటివరకు 2 బాల్యవివాహాలను అడ్డుకున్నామని కలెక్టర్ తెలిపారు. బాల్యవివాహాల సమాచారం అందిన వెంటనే సంక్షేమ, పోలీసు, విద్యాశాఖలు సమన్వయంతో వెళ్లి అడ్డుకోవాలని ఆదేశించారు. తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి, నిర్ణీత వయస్సు వచ్చే వరకు వివాహం జరపబోమని ధృవీకరణ పత్రాలు తీసుకోవాలన్నారు.బాల్యవివాహాలను ప్రోత్సహించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యల తీసుకోవాలని స్పష్టం చేశారు. బాలబాలికలకు విద్యను అందించడంతో పాటు పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో చేపట్టిన చర్యలు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందినట్లు పేర్కొన్నారు.మాదక ద్రవ్యాల నిర్మూలనజిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు. గంజాయి, నాటు సారా వంటి నిషేధిత పదార్థాలపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు నమోదు చేయాలన్నారు. విద్యాసంస్థల్లో మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని సూచించారు.రహదారి భద్రతజిల్లాలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని చెప్పారు. జీబ్రా క్రాసింగ్లు, రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.బాల కార్మికుల నిర్మూలనఆపరేషన్ ముస్కాన్ కింద బాల కార్మికులను గుర్తించి సంరక్షణ కల్పించాలని సూచించారు. రక్షించిన పిల్లలను విద్యాసంస్థల్లో చేర్పించి పునరావాసం కల్పించాలని, బాల కార్మికులను నియమించిన యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.లింగ నిర్ధారణ పరీక్షల నిషేధంజిల్లాలో స్కానింగ్ కేంద్రాలు, రోగ నిర్ధారణ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని వైద్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై పీసీ, పిఎన్డీటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనధికార ఆర్ఎంపీలను గుర్తించి, ప్రథమ చికిత్సకు మించి చికిత్సలు చేయకుండా నియంత్రించాలని సూచించారు.అలాగే అన్ని మున్సిపాలిటీల్లో వీధిదీపాల సమస్యలు లేకుండా చూడాలని, మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, బాల్యవివాహాల నిరోధంలో పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్లు కొనసాగుతున్నాయని చెప్పారు. సమాచారం అందిన వెంటనే స్పందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అనంతరం "బాలవివాహ ముక్త భారత్" కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులను కలెక్టర్, ఎస్పీ తదితరులు ఆవిష్కరించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల నడిపి సోమన్నను అభినందించిన

**- వెంకంపాడు యువకులు.**



**నమస్తే భారత్:-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లోని వెంకంపాడు గ్రామపంచాయతీ నుండి తాళ్ల ఊకల్ గ్రామపంచాయతీ వరకు తారు రోడ్డు నాణ్యత నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వెయ్యడంతో మరుసటి రోజు గమనించిన అదే గ్రామానికి చెందిన ఉప్పల నడిపి సోమన్న రోడ్డు వేసిన స్థలానికి చేరుకొని గమనించగా డమ్మర్ ఓడిపోయి గుంతలు ఏర్పడడంతో తను ఆగ్రహించి వాట్సాప్ లో పోస్ట్ చేయగా సంబంధిత ఐటిడిఏ అధికారులకు సమాచారం ఇవ్వడంతో మరుసటి రోజు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని మరల రెండోసారి నాణ్యత ప్రమాణాలతో రోడ్డు పోయడం జరిగింది. ఉప్పల నడిపి సోమన్న కృషి వల్లే మాకు నాణ్యత కలిగిన రోడ్డు సాధ్యమైందని వెంకంపాడు గ్రామ యువకులు నడిపి సోమన్నను అభినందించారు.

## మేనల్లుడు నెల మాసికం కార్యక్రమంలో పాల్గొన్న

**- నాలుగో వ వార్డు కాంగ్రెస్ టికెట్ సాధించి విజయం సాధించిన మెరుగు రాము**



**నమస్తే భారత్:-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ రిజర్వేషన్లు ప్రకటించగానే ఈసారి వార్డు కౌన్సిలర్గా నిలబడాలని నిశ్చయించుకున్న స్థానిక కాంగ్రెస్ నాయకుడు మెరుగు రాము, పార్టీ టికెట్ కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్న సమయంలోనే తీవ్ర విషాదం ఎదుర్కొన్నాడు. పాల్వంచ -కొత్తగూడం. సమీపంలో. యాక్సిడెంట్లో అతని మేనల్లుడు ప్రాణాలు కోల్పోయాడు. అంత్యక్రియల్లో పాల్గొని తీవ్ర బాధలో కూరుకుపోయినా, కాంగ్రెస్ పార్టీ నుంచి 4వ వార్డు అభ్యర్థిగా టికెట్.ఖరారు.కావడంతో.నామినేషన్ వేయడం జరిగింది.దశదిన కర్మ జరుపుతున్న సమయంలో కూడా ఒక్క క్షణం సమయం వృథా చేయకుండా 4వ వార్డులో ప్రచారం కొనసాగించాడు. మేనల్లుడు గుర్తుకు వచ్చినప్పుడల్లా గుండెలో బాధ పెట్టుకొని,ఆ బాధను దిగమింగుతూ ప్రజల మధ్యకు వెళ్లి ప్రచారం చేశాడు.ప్రజాసేవ కోసం ఇలాంటి బాధలను కూడా దాటి ముందుకు సాగాలి అన్న సంకల్పంతో నిమగ్నమయ్యాడు.బుధవారం నెల మాసికం సంద ర్భంగా మరోసారి పాల్వంచ-కొత్తగూడం చేరుకుని మేనల్లుడి ఫోటో కు పూలమాలవేసినివాళులర్పిం చాడు. బాధాక్రాంతంగా కనిపించినా,ప్రజల సమస్యలు తీర్చడమే తన లక్ష్యమని చెప్పుకొచ్చాడు.

# ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నాడు

**- ముక్కెర యాకన్న కు డాక్టరేట్**



**నమస్తే భారత్ :-తొర్రూరు**
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం వెలికట్టే గ్రామానికి చెందిన ముక్కెర యాకన్న ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నాడు. ఈ సందర్భ ంగా బుధవారం యూనివర్సిటీ విభాగం ఒక ప్రకటన ద్వారా తెలిపింది. చరిత్ర విభాగంలో " ల్యాండ్ కాస్ట్ అండ్ పవర్ ఆఫ్ తెలంగాణ" అంశంపై డాక్టర్ ఎస్. అంజయ్య పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు గాను యూనివర్సిటీ విభాగం గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ముక్కెర యాకన్న దంతాలపల్లి హైస్కూల్లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నాడు. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా యాకన్న ను గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, అభినందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

**- యశస్విని ఝాన్సీ రెడ్డిలు**



**నమస్తే భారత్ :-తొర్రూరు** మహబూబాబాద్ జిల్లా తొర్రురు పట్టణంలోని బీఆర్ గార్డెన్ లో నిర్వహించిన తొర్రురు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దొంగరి రేవతి శంకర్ కుమార్తె సాధ్విక–పవన్ కుమార్ ల వివాహ మహోత్సవ వేడుకలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి లు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాంపత్య.జీవితం. ఆనందంగా, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యసంపదలతో కళకళలాడాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో సాన్నిహిత్యంగా ముచ్చటిస్తూ, ఈ శుభకార్యం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్,సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు ముద్దసాని.సురేష్,భద్రు.నాయక్,నాయకులు మహబూబ్ రెడ్డి, బిక్షం గౌడ్, బొమ్మనబోయన వెంకన్న, తాళ్లపల్లి రమేష్,రాంబాబు, చిన్న కోటయ్య, బుచ్చి రాములు,ఎర్రం రాజు పాల్గొన్నారు.

# కన్న బిడ్డను కట్టెల పొయ్యిలో వేసి చంపిన తల్లి

## - నోట్లో గుడ్డలు కుక్కి కాళ్లు, చేతులు కట్టేసి



**హైదరాబాద్ :**కుత్బుల్లాపూర్‌లో అమానవీయ ఘటన జరిగింది. నవమాసాలు మోసి కని పెంచిన తల్లి చిన్న కారణానికే కర్కశకంగా ఆ పసికందు నిండు ప్రాణాన్ని తీసింది. కన్న కొడుకు ఏడుస్తున్నాడనే కోపంతో ఆ తల్లి ఏం చేస్తోందో కూడా తెలియని స్థితిలో రెండు నెలల పసికందును కట్టెల పొయ్యిలో పడేసింది. హృదయ విదారకంగా జరిగిన ఈ ఘటన రాష్ట్రంలో సంచలనం రేపింది. సమాజంలో మానవ విలువలు మంటగలిసిపోతున్నాయి. రక్తసంబంధీకులే సొంత వారి పట్ల క్రూరంగా వ్యవహరిస్తున్నారు. కొన్ని ఘటనల్లో క్రూరంగా మారి అంతం చేయడానికి కూడా వెనకాడడం లేదు. ఇటీవల కాలంలో ఈ తరహా సంఘటనలు అధికమవుతున్నాయి. మేడ్చల్ జిల్లా దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది.అపార్ట్?మెంట్?ల కూలీలుగా పని : రాజేంద్ర, మమత ఇరువురు దంపతులు. మధ్యప్రదేశ్ సాగర్ జిల్లాకు చెందిన వీరు ప్రేమ వివాహం చేసుకున్నారు. గత కొద్ది రోజులుగా బౌరంపేటలో నిర్మాణంలో ఉన్న ఓ అపార్ట్మెంట్‌లో కూలీ పని చేస్తున్నారు. ఆమె రెండు నెలల క్రితమే కుమారుడికి జన్మనిచ్చింది. బాలుడికి సూర్య అనే పేరు కూడా పెట్టారు. మాతృత్వం మరిచిన ఆ కసాయి తల్లి ఏమనుకుందో ఏమో ముక్కు పచ్చులారని 2 నెలల బాలుడ్ని పొయ్యిలో పడేసి కాల్చి చంపేసింది. కాళ్లు, చేతులు కట్టేసి కర్కశంగా ప్రవర్తించింది.బాలుడిని చూసి రోదించిన రాజేంద్ర : రోజువారీగానే భర్త రాజేంద్ర ఉదయం భవన నిర్మాణ పనులకు వెళ్లగా భార్య 2 నెలల బాలుడి నోట్లో గుడ్డలు కుక్కి కాళ్లు, చేతులు కట్టేసి రూంలో ఉన్న పొయ్యిలో వేసి కాల్చి చంపేసింది. భర్త మధ్యాహ్నం భోజనం కోసం ఇంటికి వచ్చి చూసే సరికి పొయ్యిలో బాలుడి మృతదేహం చూసి గుండెలవిసేలా రోదించాడు. అది గమనించిన చుట్టూ పక్కల వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు."రాజేంద్ర, మమత అనే దంపతులు మధ్యప్రదేశ్? నుంచి హైదరాబాద్?కు వచ్చారు. వీరికి రెండు నెలల క్రితమే బాలుడు జన్మించాడు. ఆ బాబును మమత కిరాతకంగా చంపింది. ఈ విషయంపై మాకు ఫిర్యాదు అందింది. దీంతో ఈ కేసును మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నాం" –శంకర్? రెడ్డి, మేడ్చల్ ఏసీపీరోజు ఏడుస్తున్నాడని పొయ్యిలో : వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ఆ కసాయి తల్లిని అదుపులోకి తీసుకుని విచారణ చేశారు. బాలుడు రోజు ఏడుస్తూ రోజూ ఇబ్బంది పెడుతున్నాడని అందువల్లనే మంటల్లో వేసి కాల్చినట్లు చెప్పడంతో సమాధానం విన్న పోలీసులు ఒక్కసారిగా షాక్? అయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారుకౌన్సిలింగ్? ఇవ్వాలంటున్న మానసిక వైద్య నిపుణులు : రాజేంద్ర ఫిర్యాదు మేరకు నిందితురాలు మమతను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కన్న తల్లే అభంశుభం తెలియని 2 నెలల కుమారుడిని దారుణంగా పొయ్యిలో పడేసి అంతం చేయడంతో పలువురు స్థానికులు విషాదంలో మునిగిపోయారు. ఆవేశంలో అయినవారిని కడతేరుస్తున్న కర్కోటకులు తదుపరి పరిణామాల గురించి ఆలోచించడం లేదని మానసిక వైద్య నిపుణులు అంటున్నారు. ఇటువంటి వారి కదలికలను గమనించి వారి ప్రవర్తనలో మార్పులు గమనించి కౌన్సిలింగ్ ఇప్పించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు."ఒకరిపై ఒకరికి నమ్మకం లేకపోవడం వల్ల నాకేదో అన్యాయం జరిగిందని భావించి వారు మానసికంగా కుంగుబాటుకు లోనవుతారు. చుట్టుపక్కల ఉన్నవారు వారి మానసిక ఆందోళనను గుర్తిస్తే చికిత్స ద్వారా నయం చేయగలిగే అవకాశం ఉంది. మనకు అన్యాయం ఎవరి వల్ల అయితే జరిగిందో వారిపై ప్రతీకారం తీర్చుకోవాలనేటువంటి భావన కూడా ఏర్పడుతుంది. సైకాలజికల్?గా తీవ్రమైన మానసిక ఒత్తిడి ం వంటివి తలెత్తినప్పుడు ఏం ఆలోచించకుండా చేస్తారు" –ఉమాశంకర్, మానసిక వైద్య నిపుణులు

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.










**బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.**
సొన్ మండలంలోని పలు గ్రామాల్లో అకాల వర్షాలు, వడగళ్ల వర్షంవల్ల నష్టపోయిన మొక్క జొన్న పంటను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు పరిశీలించారు. మండలంలోని సొన్, కూచన్ పల్లి, బొప్పారం, న్యూ వెల్మల్ గ్రామాల్లో నేలకొరిగిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. సుమారు ఒక్క సొన్ మండలంలోనే 1000 ఎకరాల పైనే పంట నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీసారి నివేదికలు తెప్పించుకోవడం తప్ప ఇప్పటి వరకు ఏ ఒక్క రైతుకు కూడా నష్ట పరిహారం చెల్లించలేదని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నష్ట పోయిన ప్రతీ రైతును ఆదుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సరికెల గంగన్న, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, న్యూ వెల్మల్ సర్పంచ్ రాచకొండ సాగర్, బొప్పారం సర్పంచ్ నరేష్, నాయకులు నరేష్, నర్సయ్య, శ్రీనివాస్, సంతోష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తడి నేలల పరిరక్షణతోనే పర్యావరణ సమతుల్యత

**- ఉమ్మడి సర్వేలు చేపట్టి గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలి**
**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**







**ఫిబ్రవరి 25, 2026- నిర్మల్**
ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో చిత్తడి నేలలు (వెట్ ల్యాండ్స్) అత్యంత కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చిత్తడి నేలల గుర్తింపు, సంరక్షణపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న చిత్తడి నేలలను శాస్త్రీయంగా గుర్తించి, వాటిని అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో భాగంగా అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి, సంయుక్తంగా క్షేత్రస్థాయి సర్వేలు నిర్వహించాలని సూచించారు. చిత్తడి నేలల వల్ల భూగర్భ జలమట్టం పెరగడమే కాకుండా, జీవవైవిధ్యం పెంపొందుతుందని, వీటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలో గుర్తించిన చిత్తడి నేలలను కేవలం పర్యావరణ దృక్కోణంలోనే కాకుండా, పర్యాటక కేంద్రాలుగా కూడా తీర్చిదిద్దే అవకాశం ఉందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. దీనివల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసి, సమగ్ర నివేదికను అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖాధికారి (డిఎఫ్ఓ) సుశాంత్ సుఖదేవ్ బోబడే, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జెడ్పీ సీఈవో శంకర్, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి, మత్స్య శాఖ ఏడి రాజ నర్సయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోడూరు గ్రామ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం : సర్పంచి సువర్ణరాజు

**- స్మశాన వాటికల అభివృద్ధి పనులకు చర్యలు**
**- అభివృద్ధి పథంలో పోడూరు గ్రామం**
**- దశాబ్దాల నాటి దీర్ఘ సమస్యలు పరిష్కారానికి చర్యలు**
**- పోడూరు గ్రామస్తుల అండదండలతో పదవి బాధ్యతలు.. ప్రజల కొరకే సేవలు**
**- గ్రామంలో చిత్తశుద్ధితో చేసే అభివృద్ధి పనులకు ప్రజల అందించే మన్ననలు ప్రశంసలే శ్రీరామరక్ష**



**పోడూరు, (నమస్తే భారత్ ) ఫిబ్రవరి- 25 :**
పోడూరు గ్రామస్తుల అండదండలతో సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టిన నా వంతుగా దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టడం ఆత్మసంతృప్తిని కలిగించిందని, గ్రామస్తుల ప్రశంసలు, మన్ననలే శ్రీరామరక్ష అని పోడూరు గ్రామ సర్పంచి చెట్టిబత్తుల సువర్ణరాజు అన్నారు. పోడూరు స్మశాన వాటికలో బీసీ సామాజిక వర్గానికి సంబంధించిన 4 సంఘాల వారికి చెందిన స్మశాన షెడ్డులో బీడు బెడ్డు ఏర్పాటులో పరిసరాలను శుభ్రం, చదును తదితర పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన పోడూరులో స్మశాన వాటికల అభివృద్ధి పనులకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పోడూరు మేజర్ గ్రామం కావడంతో దశాబ్దాల నాటి నుండి స్మశానంలో అంత్యక్రియలకు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఆ సమస్యను పరిష్కరించేందుకు గ్రామ పెద్దల సమాలోచనతో స్మశాన వాటికల అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలబోయిన జయ రామకృష్ణ, టిడిపి గ్రామ అధ్యక్షుడు బొంతు కాశీ విశ్వనాథ్, ఆచంట ఏఎం సి డైరెక్టర్ బండి సత్యనారాయణ, టిడిపి యువ నాయకులు ఉదయ్, పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రామేశ్వరస్వామి ఆలయ పున : ప్రతిష్ట ఉత్సవ పూజలు

**- జగన్నాధపురంలో రెండవ రోజు ఉత్సవ పూజలు**
**- అధిక సంఖ్యలో భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణం సందడి**



**పోడూరు, ( నమస్తే భారత్ )బ్రవరి- 25 :**
పోడూరు మండలం జగన్నాధపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామేశ్వర స్వామి ఆలయ పునః ప్రతిష్ట ఐదు రోజుల మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం పూజలు అత్యంత ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ విశ్వనాథ శివాచార్య, బ్రహ్మశ్రీ జగన్నాథ శివాచార్య, వేద పండితులచే ఉదయం విఘ్నేశ్వర పూజ, నీరాజనం మంత్రపుష్పం , వేద పారాయనం సాయంత్రం జలాధివాసం, మూల మంత్ర హోమం, రుద్ర హోమం పూర్ణాహుతి, నిరాజనం మంత్రపుష్పములు, శాంతి పఠనం తదితర పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. పూజాధి కార్యక్రమాల్లో బ్రహ్మశ్రీ దశిక లక్ష్మీనరసింహం, భారతీదేవి దంపతులు, దేవస్థానం చైర్మన్ దశిక రామమోహనరావు పద్మావతి దంపతులు, కుటుంబ సభ్యుల యాజమాన్యంతో ప్రతిష్టా కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. జగన్నాధపురం,, కవిటం, పోడూరు మార్టేరు పండితవిల్లూరు పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి పూజాతి కార్యక్రమాలను తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి గుబ్బల రామ పెద్దింట్ల రావు, ట్రస్టీలు ర్యాలీ శారద, దొంగ దుర్గాభవాని, కూర్ల వెంకట సుభద్ర, సత్తి దేవి, కలిగినీడి నాగేంద్ర గొడుగుపాటి ముత్యాలమ్మ దిద్దే ముత్యాలరావు అని గొంది శ్రీనివాసరావు పూజ్యం జగన్నాథ శర్మ, సీతారామ దేవస్థానం చైర్మన్ బొంతు శ్రీనివాసరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.


మల్కాజిగిరి
Volume : 1
Issue No : 1
గురువారం,
ఫిబ్రవరి 26, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# తెలంగాణలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయి: రామచంద్రరావు



**హైదరాబాద్, ఫిబ్రవరి 25:** తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు (బుధవారం) కలిశారు. ఈ సందర్భంగా కామారెడ్డి, నిమాజాబాద్ జిల్లాల్లో జరిగిన ఘటనలపై డీజీపీకి ఫిర్యాదు చేశారు. అనంతరం రామచంద్రరావు మీడియాతో మాట్లాడుతూ.. కొన్నిరోజుల క్రితం బాన్సువాడలో ఎంఐఎం నేతలు ఆందోళనలు సృష్టించారని తెలిపారు. ఈ ఘటనపై నిరసన తెలిపిన హిందూ యువకులను పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. దాదాపు 27 మంది హిందూ యువకులను జైలుకు పంపారని తెలిపారు. హిందూ కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రామచంద్రరావు మండిపడ్డారు.కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి క్యాంప్ ఆఫీసుపై కాంగ్రెస్ నేతలు దాడి చేసేందుకు యత్నించారని ఆయన అన్నారు. నిజామాబాద్‌లో అడ్వకేట్ కళ్యాణిపై ఎంఐఎం నేతలు దాడి చేశారని ఆరోపించారు. 'నామ్ కే వాస్తే' దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నారని రామచంద్రరావు మండిపడ్డారు.హిందూ ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని రామచంద్రరావు తెలిపారు. చాంద్రాయణ గుట్ట, ముత్యాలమ్మ గుడి, సికింద్రాబాద్‌లో హిందూ ఆలయాలపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. వీటిని ప్రోత్సహిస్తున్నది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం వద్దే హోం శాఖ ఉందని.. తెలంగాణలో మరీ ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని ఆయన విమర్శలు గుప్పించారు. పోలీసులు అరెస్ట్ చేసిన హిందూ యువకులను వెంటనే విడుదల చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని రామచంద్రరావు డిమాండ్ చేశారు.

# లొంగిపో గణపతి.. సోదరుడి విజ్ఞప్తి



**జగిత్యాల, ఫిబ్రవరి 25:** దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీని తన కనుసన్నల్లో నడిపి.. ప్రస్తుతం వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు వెంటనే పోలీసుల ఎదుట లొంగిపోవాలని ఆయన కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. బుధవారం గణపతి సోదరుడు రాంచంద్రరావు జగిత్యాలలో మాట్లాడారు. మిగిలిన జీవితం తమతో గడపాలని గణపతికి సోదరుడు రాంచంద్రారావు విజ్ఞప్తి చేశారు. గణపతి కోసం ఊరు, కుటుంబం అంతా ఎదురు చూస్తోందన్నారు. తన సోదరుడు గణపతికి ఎటువంటి హాని తలపెట్టవద్దని ఈ సందర్భంగా పోలీసులను కోరారు.తన సోదరుడు గణపతి నేపాల్‌లో ఉన్నారని.. పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వార్తల్లో చూశానని ఈ సందర్భంగా రాంచంద్రరావు పేర్కొన్నారు. పుట్టిన గడ్డ కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో కొట్లాడాలంటూ గణపతికి మీడియా ద్వారా సోదరుడు సూచించారు. 43 ఏళ్ల నుంచి నీ కోసం ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు. మావోయిస్టులంతా లొంగిపోయారని.. నువ్వు కూడా లొంగిపోవాలంటూ సోదరుడుకి రాంచంద్రారావు హితవు పలికారు.మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మావోయిస్టు అగ్రనేతలు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, నూనె నరసింహారెడ్డి తదితరులు లొంగిపోయారు. అదే సమయంలో మావోయిస్ట్ అగ్రనేత గణపతి నేపాల్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ప్రస్తుతం ఆయన వృద్ధాప్య సమస్యలతోపాటు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సదరు వార్తా కథనాల్లో వెల్లడైంది.

# టీజీఎస్ఆర్టీసీలో మరోసారి సమ్మె సైరన్ డెడ్‌లైన్ విధించిన కార్మికులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 25:**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మరోసారి సమ్మె సైరన్ మోగే అవకాశం కనిపిస్తోంది. కార్మికులు తమ న్యాయమైన డిమా ఒడ్ల సాధన కోసం మరోసారి పోరుబాట పట్టేందుకు సిద్ధమ వుతున్నారు. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్య ల పరిష్కారంపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభిం చకపోవడంతో.. జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వ ర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేయాలని నిర్ణయిం చారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, జీతాల పెంపు, పెండింగ్ బకాయిల విడుదల సహా పలు డిమాండ్లపై కార్మికులు పోరుబాటకు సిద్ధమవుతున్నారు. జేఏసీ ఆధ్వర్యంలో మంగ ళవారం హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద వేలాది మంది కార్మికులు ధర్నా చేశారు. మార్చి 13 తేదీలోపు డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మె నోటీసు ఇవ్వటంతో పాటు మార్చి 18 తర్వాత స్ట్రైక్ చేస్తామని సర్కార్‌ను హెచ్చరించారు.ప్రధాన డిమా ఒడ్లు ఇవే..కాగా, కార్మికులు ప్రధానంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని గత కొన్నేళ్లుగా కోరుతున్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కొత్త పే రివిజన్ కమిషన్ నివేదికను అమలు చేసి, పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలను పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో నిలిపివేసిన డీఏలు, పీఎఫ్, ఇతర పెండింగ్ బకాయిలను వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని.. సంస్థలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో పాటు, డ్రైవర్లు, కండక్టర్లపై పెరుగుతున్న పని ఒత్తిడిని తగ్గించాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో సర్కార్ నుంచి సానుకూల స్పందన రాకపోవటంతో సమ్మెకు వెళ్లాలని భావిస్తున్నారు.కాగా, ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే.. ఆర్టీసీ బస్సుల్లో నిత్యం ప్రయాణించే లక్షలాది మంది కార్మికులకు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, నిత్యం ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకు వచ్చే సామాన్యులు తీవ్రంగా ఇబ్బందులు పడే ఛాన్సుంది. ప్రభుత్వం ఈలోపే స్పందించి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డితో శంతను నారాయణ్ భేటీ



**హైదరాబాద్, ఫిబ్రవరి 25:** అడోబ్ సీఈవో, తెలంగాణ రైజింగ్-2047 విజన్ బోర్డు సభ్యులు శంతను నారాయణ్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డితో శంతను నారాయణ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్లోబల్ ట్రెండ్స్.. అవకాశాలపై ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన చర్యల గురించి సీఎంతో శంతన్ నారాయణ్ చర్చించారు. అలాగే గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్, గ్రీన్ ఎనర్జీ, ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, స్కిల్లింగ్ అండ్ రీ స్కిల్లింగ్‌కు సంబంధించిన అంశాలపై వీరిరువురు చర్చించారు.తెలంగాణను మాన్యుఫ్యాక్చరింగ్ పవర్‌గా తీర్చిదిద్దాలని, అందుకు కొన్ని ముఖ్యమైన సంస్థలను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందిచాల్సిన అవసరం ఉందని ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఎకానమీపై ఏఐ రెవల్యూషన్ ప్రభావం, రాబోయే రోజుల్లో ఏఐని సమర్ధవంతంగా వినియోగించుకునే అంశాలపై శంతను నారాయణ్‌తో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు మరింత సహకరించాలని ఈ సందర్భంగా శంతను నారాయణ్‌ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

# తెలంగాణలో పింఛన్లు రూ.4 వేలకు పెంపు, మహిళలకు రూ.2500.. బడ్జెట్‌లో రేవంత్ సర్కార్ కసరత్తులు




తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుండగా.. ఎన్నికల హామీల్లో మిగిలిన మరిన్ని హామీలను అమలు చేసే దిశగా చర్యలు చేపట్టింది. 2023లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని ఎన్నికల హామీలను అమలు చేయగా.. మరికొన్ని ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. అయితే అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే 6 గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించినా.. రాష్ట్ర ఖజానాలో డబ్బు లేకపోవడం వల్ల అన్నీ అమలు చేయలేక పోతున్నామని తెలిపింది.ఈ నేపథ్యంలోనే మార్చి 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకు తెలంగాణ బడ్జెట్ సమావేశాలు జరగనుండగా.. 20న తేదీన రేవంత్ రెడ్డి సర్కార్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే ఈ బడ్జెట్‌లోనే పింఛన్ల పెంపు, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయంపై ప్రకటన ఉండొచ్చునే వార్తలు ఇప్పుడు తీవ్ర ఆసక్తికరంగా మారాయి.మరోవైపు.. ఆసరా పెన్షన్లలో భాగంగా పింఛన్లను వృద్ధులకు రూ.4 వేలకు, దివ్యాంగులకు రూ.6 వేలకు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ తెలిపింది. అయితే ఇప్పటివరకు మాత్రం ఈ హామీ అమలు కాలేదు. దీంతో పింఛన్ పెరుగుతుందని భావిస్తున్న వారంతా ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు.. పింఛన్ల పెంపునకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదిక కూడా అందించింది. ప్రస్తుతం రూ.2 వేలు ఇస్తున్న వృద్ధాప్య పెన్షన్లను రూ.4 వేలకు, దివ్యాంగుల పెన్షన్లకు రూ.6 వేలకు పెంచితే.. ఇప్పుడు అయ్యే ఖర్చు కంటే రాష్ట్ర ఖజానాపై ఎంత అదనపు ఖర్చు అవుతుందనే దానిపై సమగ్ర రిపోర్టును అందించింది. ఆ నివేదికకు అనుగుణంగా త్వరలో ప్రవేశపె ట్టనున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.మరోవైపు.. మహాలక్ష్మి పథకం లో భాగంగా రాష్ట్రంలో 18 ఏళ్లు దాటి అర్హులైన మహిళలు అందరికీ ప్రతీ నెలా రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో వెల్లడించింది. దీనికి సంబంధించి కూడా ఈ బడ్జెట్‌లోనే ప్రకటన వెలువరించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఇప్పటికే ఈ మహాలక్ష్మి పథకం అమలుకు నిధుల అందుబాటుపై ఆర్థిక శాఖ.. సీఎం రేవంత్ రెడ్డికి నివేదికలు కూడా అందించింది. దీనిపై బడ్జెట్‌లో ప్రకటన చేయనున్నారని సమాచారం. ఇక బడ్జెట్ సమావేశాలకు ముందు కేబినెట్ భేటీలో ఈ పథకాల అమలుపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు పథకాలతోపాటు విద్యార్థులకు ఫ్రీ ల్యాప్ టాప్‌లు అంది ంచే రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంటుందని సమాచారం.

# బాసరలో ట్రిపుల్ ఐటీ విద్యార్థిని ఆత్మహత్య




**ఆదిలాబాద్, ఫిబ్రవరి 25:**
బాసరలో ట్రిపుల్ ఐటీ విద్యార్థిని బుధవారం ఆత్మహత్య చేసుకుంది. సహచర విద్యార్థినులంతా క్లాసులకు వెళ్లిన సమయంలో హాస్టల్‌లోని ఒక రూమ్‌లో ఒంటరిగా ఉన్న ఆమె ఆత్మహత్య చేసుకుంది. ఆమె ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని సహచర విద్యార్థినులు చూసి.. కళాశాల సిబ్బందికి సమాచారం అందించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని.. పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వసంత ఆత్మహత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.విద్యార్థిని మృతిపై ఆమె తల్లిదండ్రులకు పోలీసులు సమాచారం అందించారు. మృతురాలు.. ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతుందని పోలీసులు తెలిపారు. ఈ కేసు విచారణలో భాగంగా వసంత స్నేహితులను ప్రశ్నించారు. ఈ రోజు ఉదయం నుంచి ఆమె బాగానే ఉందని చెప్పారు. ఈ రోజు క్లాస్‌కు తాను రాలేనని.. ఒంట్లో కొంత నలతగా ఉందని తమతో చెప్పిందన్నారు. దీంతో తామంతా క్లాస్‌కు వెళ్లామని పోలీసులతో సహచర విద్యార్థినులు

# కుమ్మెర బాధితులకు అండగా నిలిచి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి .. పోలీసులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆదేశాలు



**నాగర్ కర్నూల్ :** జిల్లాలోని కుమ్మెర బాధితులకు అండగా నిలిచి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులను సహించబోమని వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్‌లో కుమ్మెర బాధితులను కమిషన్ సభ్యుడు శంకర్‌తో కలిసి పరామర్శించారు.అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్షలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ , ఇతర పోలీస్ అధికారులతో కలిసి ఘటనకు సంబంధించిన పూర్వాపరాలు, కేసు నమోదు ప్రక్రియ, బాధ్యులపై తీసుకుంటున్న చర్యలు, బాధితులకు అందిస్తున్న వైద్య సహాయం వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారి తల్లిదండ్రులు గణేష్, మౌనిక కుటుంబ సభ్యులతో ఘటన పూర్వాపరాలను అడిగి తెలుసుకు న్నారు. బాధితులకు అన్ని విధాలుగా హామీ ఉంటామని, నిందితులకు కఠిన శిక్షలు అమలు జరిగే వరకు ఎస్సీ ఎస్టీ కమిషన్ బాధ్యతల పక్షాన నిలుస్తుందని, బాధితులకు భరోసా ఇచ్చారు. దర్యాప్తును వేగవంతం చేసి, బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు. 1989 చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమాజంలో సమానత్వం, భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని, ఎస్సీ, ఎస్టీల హక్కులను రక్షించడంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. కుమ్మెర ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహతో మాట్లాడి బాధ్యతలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, కుమ్మెర కేసును త్వరగా పరిష్కరించేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి, బాధితులకు సత్వర న్యాయం అందించే దిశగా కమిషన్ కృషి చేస్తుందని వివరించారు.మల్లన్న జాతరలో కాంగ్రెస్ నాయకులు కుల వివక్ష చూపుతూ చాకలి చంద్రకళ కుటుంబంపై అమానుషంగా దాడికి దిగడంతో ,రెండు నెలల పాప తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందింది.ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసులే దాడికి గురైన బాధిత కుటుంబంపైనే కేసు నమోదు చేయడంతో వారంతా భయపడి గ్రామం వదిలి నాగర్‌కర్నూల్‌లో తలదాచుకుంటున్నారు. ఈ ఘటనలో బాధితులకు న్యాయం జరగకపోగా వేధింపులు ఎక్కువయ్యాయి.కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడి పసిపాపను కోల్పోయిన కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ మంత్రులు ,శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు మర్రి జనార్ధన్ రెడ్డి, అలా వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కుమ్మెర బాధితులకు సంఘీభావంగా దీక్షలో కూర్చుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవు వేసి నివాళి అర్పించారు.కుమ్మెర బాధితులకు తక్షణ ఖర్చుల నిమిత్తం గణేష్, మౌనికకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. వచ్చే మూడు నెలల పాటు వారికి నిత్యవసర సరుకులు నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. నిందితులపై హత్య కేసుతో పాటు ఎస్సీ ఎస్టీ కేసు బుక్ చేయాలని జిల్లా ఎస్పీకి సూచించారు. బాధ్యులు కుమ్మెర గ్రామంలో వెళ్లడానికి ప్రాణహాని ఉంటుందని వారు భయంతో ఉన్నారని, నాగర్ కర్నూల్ లోని డబల్ బెడ్ రూమ్ ఏర్పాటు చేసి గణేష్ కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.

# కోమలి ఆత్మహత్య నిజాలు బయటపెట్టిన రాయదుర్గం ఇన్‌స్పెక్టర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 25:** తెలంగాణలో యువ యూట్యూబర్ కోమలి(21) ఆత్మహత్య సంచలనం రేపుతోంది. మణికొండలోని చిత్రపురికాలనీలో తన గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది కోమలి. యూట్యూబర్ సూసైడ్‌పై రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ వెంకన్న స్పందిస్తూ.. ఆత్మహత్యకు గల కారణాలు తెలిపారు. బుధవారం ఆయన ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో(ూదీచీ –ూఅసప్త్రతీఘుయఎశేస్త్రఎ) మాట్లాడుతూ.. తన ప్రేమను అఖిల్ నిరాకరించడం వల్లే కోమలి సూసైడ్ చేసుకుందని తెలిపారు. అఖిల్, కోమలి ఇద్దరూ విశాఖపట్నానికి చెందిన వారని.. అక్కడే వారికి పరిచయం ఏర్పడిందన్నారు.ఆ తర్వాత కోమలి చదువు నిమిత్తం, అఖిల్ జాబ్ కోసం హైదరాబాద్‌కు వచ్చినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. అఖిల్‌ను ఇష్టపడిన కోమలి.. అదే విషయాన్ని అతడికి చెప్పిందన్నారు. అప్పటికే అఖిల్ వేరే అమ్మాయితో రిలేషన్‌లో ఉండడం వల్ల ఆమె ప్రేమను నిరాకరించినట్లు ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపారు. దీంతో ఆరు నెలల క్రితం కోమలి ఓసారి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని.. ఆ సమయంలోనే అఖిల్‌ను ప్రేమిస్తున్న విషయం తల్లికి తెలిసిందన్నారు. కోమలిని పెళ్లి చేసుకోమని తల్లి అఖిల్‌ను అడగ్గా.. దానికి కూడా అతడు నిరాకరించాడని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.ఆత్మహత్యకు ముందు మాట్లాడదామని అఖిల్‌ను కోమలి పిలిచిందని.. అప్పుడు కూడా ప్రేమ ప్రస్తావన తీసుకురాగా మరోసారి అఖిల్ నిరాకరించినట్లు వెంకన్న చెప్పారు. తన ప్రేమను అఖిల్ అంగీకరించకపోవడంతోనే ఆమె ఆత్మహత్య చేసుకుందని ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు. ఇదే విషయాన్ని కోమలి తన డైరీలో కూడా రాసుకుందని చెప్పారు. కోమలి ఆత్మహత్యలో అఖిల్ ప్రమేయం ఉందని అతనిపై తప్పకుండా కేసు నమోదు చేస్తామని రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ వెంకన్న స్పష్టం చేశారు.

# పార్టీ సంబంధం ఎంతో గొప్పది



**సికింద్రాబాద్:** రక్త సంబంధం కన్నా పార్టీ సంబంధం ఎంతో గొప్పదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కాషాయ వర్గంలో ఒక కార్యకర్తకు ఆపద వస్తే మిగతా వారందరూ అండగా నిలుస్తారని ఆయన అన్నారు. బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా కార్యకర్తల శిక్షణ శిబిరంతో పాటు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం మల్కాజిగిరిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజాసమస్యలపై కొట్లాడినప్పుడే ప్రజలకు, నాయకులకు మధ్య అనుబంధం ఏర్పడుతుందన్నారు.షఎ6.2.యజాస్త్రప్రజలకు న్యాయం చేయడమే భారతీయ జనతాపార్టీ లక్ష్యమని ఆయన అన్నారు. దేశంలో ప్రధాని నరేంద్రమోదీ సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. పార్టీ బలోపేతం దిశగా నాయకులు, కార్యకర్తలు నిరంతరం శ్రమించాలని ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్‌జీ, ఫణీంద్ర, విఠల్‌రావు, రమేష్, పద్మ, బాలచందర్‌గౌడ్, మల్లారెడ్డి, రామకృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెలిగొండ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్.




**మార్కాపురం, ఫిబ్రవరి 25 :** వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. బుధవారం) దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులని పరిశీలించారు. రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక రైతులతో కలిసి ఫీడర్ కెనాల్‌లో సీఎం చంద్రబాబు తిరిగారు. స్థానికంగా ఏఏ పంటలు పండిస్తున్నారో అన్నదాతలని అడిగి తెలుసుకున్నారు. లైనింగ్ పనుల గురించి అధికారులతో చర్చించారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతిలో వేగం పెంచాలని మార్గనిర్దేశం చేశారు. అలాగే, వెలిగొండ రెండో టన్నెల్‌లో పని చేస్తున్న ఇంజనీర్స్‌తో లైవ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. టన్నెల్‌లో లైనింగ్ పనులని లైవ్‌లో పరిశీలించారు. జూన్ 15వ తేదీ నాటికి టన్నెల్‌లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ 15వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభిస్తానని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ప్రతి సోమవారం వెలిగొండ ప్రాజెక్టు పనులపై సమీక్షిస్తానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## శ్రీకాకుళం పట్టణంలో డయేరియా.. మున్సిపల్ కమిషనర్‌పై సస్పెన్షన్ వేటు




**అమరావతి :** విధి నిర్వహణలో నిర్లక్ష్యం వల్ల డయేరియా ప్రబలిందని పేర్కొంటూ శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇటీవల శ్రీకాకుళం పట్టణ ప్రాంతాలయిన కాకివీధి, గోల్కొండ రేవు, దమ్మలవీధి, మంగువారితోట ప్రాంతాల్లో డయేరియా సోకి ఒకరు చనిపోగా మరో 76 మంది ఆసుపత్రి పాలయ్యారు. విధుల్లో కమిషనర్ కూర్మారావు నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ ప్రభుత్వ పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా వార్డులల్లో ఇంటింటా సర్వే నిర్వహించి వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి స్వల్ప లక్షణాలతో బాధపడుతున్న వారికి చికిత్స అందిస్తోంది

## తెలుగు రాష్ట్రాల్లో కోర్టులకు బాంబు బెదిరింపులు.. బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు




**అమరావతి :** తెలుగు రాష్ట్రాల్లోని పలు కోర్టులకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం సృష్టించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖ జిల్లా కోర్టులో బాంబులు పెట్టామని కాల్స్ రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. కోర్టు భవనం ఖాళీ చేయించి డాగ్ స్క్వాడ్ క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టింది. ప్రతి వాహనాన్ని చెక్ చేశారు. మరోవైపు తెలంగాణ హైకోర్టు, నాంపల్లి కోర్టుకూ బాంబు బెదిరింపులు రావడంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బందిని వెంటనే బయటకు పంపించారు. అనంతరం డాగ్ స్క్వాడ్ బృందాలతో తనిఖీలు నిర్వహించారు. ఈ బెదిరింపు కాల్స్ ఎక్కడి నుంచి వచ్చాయన్న దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల ఢిల్లీలోని ఎర్రకోట, అసెంబ్లీ సహా పలు పాఠశాలలకు బాంబు బెదిరింపు కాల్స్ రావడం తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. నాడు.. వెంటనే తనిఖీలు నిర్వహించిన అధికారులు ఎలాంటి బాంబులు లేవని స్పష్టం చేశారు.

## శ్రీకాకుళంలో అదుపులోకి డయేరియా

**అమరావతి, ఫిబ్రవరి 25:** శ్రీకాకుళంలో డయేరియా ప్రబలడంతో పలువురు ఆసుపత్రి పాలయ్యారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితిపై జిల్లా అధికారులతోపాటు మున్సిపల్ ఉన్నతాధికారులతో మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ బుధవారం సమీక్ష నిర్వహించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని వారికి మంత్రి ఆదేశించారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లోని ప్రజలకు ట్యాంకర్ల ద్వారా తాగు నీరు సరఫరా చేయాలని సూచించారు. అదనపు సిబ్బందితో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని ఉన్నతాధికారులకు మంత్రి నారాయణ స్పష్టం చేశారు. మరోవైపు శ్రీకాకుళం నగరంలో డయేరియా కేసులు అదుపులోకి వచ్చాయి. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ సప్నల్ దినకర్‌తోపాటు స్థానిక ఎమ్మెల్యే గుండు శంకర్ పర్యటించారు. ఇక 50 ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. ఏఎన్ఎంలతోపాటు సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారు. ఈ డయేరియా ప్రభావిత ప్రాంతంలో మున్సిపల్ కుళాయి నీటి సరఫరాను మంత్రి ఆదేశాలతో అధికారులు నిలిపివేశారు. ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్నారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లోని నీటి నమూనాలను ఇప్పటికే శ్రీకాకుళం, వైజాగ్ ల్యాబ్‌లకు పంపారు. అందుకు సంబంధించిన నివేదిక రావాల్సి ఉంది. ఇటీవల శ్రీకాకుళం నగరంలో రహదారి మరమ్మతులు నిర్వహించారు. అనంతరం ఆ ప్రాంతంలో డయేరియా ప్రబలిందని అధికారులు గుర్తించారు. కలుషిత నీరు, నిల్వ చేసిన ఆహారం వల్లే ఈ వ్యాధి ప్రబలినట్లు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఇంకోవైపు వాటర్ పైపు లైన్లు లీకేజీలను గుర్తించేందుకు ప్రత్యేక ఇంజినీరింగ్ బృందాలతోపాటు పారిశుద్ధ్యానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. రాత్రుళ్లు సైతం ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. బాధితుల కోసం జీజీహెచ్‌లో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేరిన వారి వైద్య ఖర్చులను తామే భరిస్తామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు.

# హెరిటేజ్‌కి.. వీఎస్ఆర్ ఏవియేషన్‌కి ఎలాంటి సంబంధం లేదు: మంత్రి నారా లోకేశ్

**అమరావతి, ఫిబ్రవరి 25 :** హెరిటేజ్‌కి.. వీఎస్ఆర్ ఏవియేషన్‌కి ఎలాంటి సంబంధం లేదని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ (ఊ్రా వీఱఅఱర్‌వతీ ఛ్టుత్ఘు ఞాశీఎవంష్ట్ర) స్పష్టం చేశారు. మాజీ మంత్రి వివేకారెడ్డిని చంపి ఆ కత్తి తమ చేతిలో పెట్టారని ధ్వజమెత్తారు. ఇప్పుడు వీఎస్ఆర్ ఏవియేషన్‌పై వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు కూడా అలాంటివేనని ఫైర్ అయ్యారు. హెరిటేజ్ ఫిన్ లీస్1996లో స్థాపించిన సంస్థ అని చెప్పుకొచ్చారు. 2022లో వీఎస్ఆర్ ఏవియేషన్ స్థాపించారని ప్రస్తావించారు. ఇవాళ(బుధవారం)అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి లోకేశ్ చిట్‌చాట్ చేశారు. మేము కలగన్నామా..?..హెరిటేజ్ ఫిన్‌లీస్ వద్ద ఫైనాన్స్ తీసుకుందని.. అనేక ఇతర సంస్థల మాదిరిగానే వీఎస్ఆర్ కూడా ఫైనాన్స్ తీసుకుందని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఆ రోజు తాము అధికారంలోకి వస్తామని, తమ ఎంపీ ఏవియేషన్ మంత్రి అవుతారని, మహారాష్ట్ర దివంగత మాజీ డిప్యూటీ సీఎం అజిత్ పవార్ వీఎస్ఆర్ ఫ్లైట్ ఎక్కుతారని, అది యాక్సిడెంట్‌కు గురవుతుందని తాము కలగన్నామా?, తాము ఏమన్నా జ్యోతిష్యులమా..? అని ప్రశ్నించారు. వీఎస్ఆర్ ఏవియేషన్ వ్యవహారంపై పూర్తి వివరాలు మీడియాకు అందిస్తానని చెప్పుకొచ్చారు. జగన్ చేసే ప్రతి నిరాధార ఆరోపణకి తానెందుకు సమాధానం చెప్పాలి..? అని నిలదీశారు. క్లారిటీ ఇవ్వాల్సిన అవసరమున్న ప్రతి ప్రశ్నకు ధీటైన సమాధానం తాము చెబుతామని పేర్కొన్నారు. బొత్సాకి లోకేశ్



స్ట్రాంగ్ కౌంటర్..చిల్లర దొంగలను పట్టుకొని.. గజ దొంగలను వదిలేస్తున్నారని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలపై మంత్రి లోకేశ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అంటే జగన్ గజ దొంగ అని బొత్సా చెబుతున్నారా..?, జగన్‌ను పట్టుకోమని ఆయన చెబుతున్నారా? అని నిలదీశారు. సిట్ అధికారుల విచారణలో తేలిందంతా అదే కదా అని ప్రస్తావించారు. వైసీపీ హయాంలో తమపై ఆరుకు పైగా కేసులు పెట్టారని.. ఫైబర్‌నెట్, స్కిల్, ఇన్నర్ రింగ్ రోడ్డు, లిక్కర్, ఇసుక, అసైన్‌మెంట్ భూములపై కేసులు పెట్టారని తెలిపారు. గవర్నర్‌కు ఆధారాలు ఎందుకు చూపలేదు..చార్జిషీట్ దాఖలు చేసేటప్పుడు కాంపిటెంట్ అథారిటీ నుంచి ఆమోదం పొందాలని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంత్రులకు అయితే గవర్నర్.. ఎమ్మెల్యేలు అయితే అసెంబ్లీ స్పీకర్ దగ్గర పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. గవర్నర్‌కు ఆధారాలు ఎందుకు చూపలేదని, ఒక్క ఆధారమైన చూపారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్ హయాం లో పెట్టినవన్నీ తప్పుడు కేసులేనని ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యేకు ఓ యూనివర్సిటీ పెట్టామని, రెసిడెన్షియల్ క్లాసులు నిర్వహిస్తామని తెలిపారు. రెండు రోజుల పాటు వారంతా పార్టీ కార్యాలయం లోనే ఓరియెంటేషన్ క్లాస్‌లో ఉండాలని సూచించారు. ఈ ఒరియేశీటేషన్‌కి ప్రిన్సిపాల్ సీఎం చంద్రబాబు అని ప్రస్తావించారు. తాము అంతా విద్యార్థుల మేనని.. ఎమ్మెల్యేలు, ఎంపీ ఓలతో జరిగే సమావేశాలు.. రాజకీయాలకు అతీతమని... ఫ్యామిలీ కాన్సెప్ట్‌లోనే ఇది జరుగుతుందని వివరించారు. ఈ భేటీ రాజకీయ ప్రస్తావన లేదని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

# సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తాం

**అమరావతి, ఫిబ్రవరి 25:** ఏపీ శాసనమండలిలో 'ఆడబిడ్డ నిధి' పథకం అమలుపై వైసీపీ ఎమ్మెల్సీలు ప్రశ్నలు లేవనెత్తారు. 'ఆడ బిడ్డ నిధి పథకం ఎప్పటి నుంచి అమలు చేస్తారు.. ఇచ్చే ఉద్దేశం ఉందా' అని ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు ప్రశ్నించారు. జూన్ 2024 నుంచే పథకాన్ని అమలు చేస్తామని ఎన్నికల సమయంలో బాండ్లు ఇచ్చారని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి గుర్తుచేశారు. సభ్యుల ప్రశ్నలకు ఎంఎస్ఎంఈ, సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్) సమాధానం ఇచ్చారు. ఆడబిడ్డ నిధి పథకం ప్రభుత్వ పరిశీలనలో ఉందని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని రకాల పింఛన్ల మొత్తాన్ని పెంచిందని మంత్రి వివరించారు. వృద్ధాప్య పింఛన్లను 3 వేల నుంచి 4 వేల



రూపాయలకు పెంచామని, ఏడాదికి రూ.33 వేల కోట్లు పింఛన్ల రూపంలో ఖర్చు చేస్తున్నామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి సమాధానం ఇస్తున్న సమయంలో సభలో వైసీపీ ఎమ్మెల్సీలు ఆందోళన చేశారు. ఆడబిడ్డ నిధి పథకం ఎప్పటి నుంచి అమలు చేస్తారో సూటిగా చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో పలు స్కీమ్‌లలో జరిగిన లోపాలను మంత్రి శ్రీనివాస్ చెబుతున్నారని తెలిపారు. చివరకు.. అధికార, విపక్ష సభ్యుల ఆందోళనల మధ్యే ఆ ప్రశ్నకు సమాధానం వచ్చినట్లుగా ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు ప్రకటించారు.

# భూములిచ్చిన వారికి ఉద్యోగాలు ఇవ్వకపోతే ఎలా

**అమరావతి, ఫిబ్రవరి 25:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో పదో రోజు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రశ్నోత్తరాల సమయం అనంతరం జీరో అవర్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా వివిధ అంశాలపై పలువురు ఎమ్మెల్యేలు ప్రస్తావించారు. డెలివరీ బాయ్‌గా పని చేసిన అనుభవాన్ని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. విదేశాల్లో బాగా చదువుకున్న యువత సైతం పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేస్తున్నారని గుర్తు చేశారు. మన వద్ద యువత పార్ట్ టైమ్ ఉద్యోగాలంటే చిన్నచూపు చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డెలివరీ బాయ్, పెట్రోల్ బంకుల్లో పని చేయటం ద్వారా ఆదాయం బాగానే ఉంటుందని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సోదాహరణగా వివరించారు. పార్ట్ టైమ్ ఉద్యోగాల్లో కూడా ఆదాయం సంపాదించ వచ్చని గ్రహించాలంటూ యువతకు కీలక సూచన చేశారు. ఖాళీ సమయాన్ని ఉపయోగించుకుని ఆదాయం పొందేందుకు చొరవ చూపాలంటూ యువతకు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ హితవు పలికారు. రేషన్ బియ్యాన్ని కార్డుదారులు తినడం లేదు: ఎమ్మెల్యే వరదరా జులురెడ్డిప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పొందుతున్న రేషన్ బియ్యాన్ని 90 శాతం మంది బయట అమ్ముకుంటున్నారని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి ఆరోపించారు. రేషన్ బియ్యాన్ని కార్డుదారులు తినటం లేదన్నారు. కార్డుదారుల నుంచి రేషన్ డీలర్లు, దళారులు కొంటున్నారని పేర్కొన్నారు. తద్వారా వేల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగమవుతోందని



ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ప్రత్యామ్నాయ ఆలోచన చేయాలంటూ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి సూచించారు. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ చొరవతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పలు కంపెనీలు ఏర్పాటయాయని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వెల్లడించారు. కానీ ఆయా కంపెనీల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూములిచ్చిన వారికి ఉద్యోగాలు ఇవ్వకపోతే ఎలా? అంటూ ఆయన ప్రశ్నించారు. సీఎస్సాఆర్ నిధులు ఎక్కడ ఖర్చు చేస్తున్నారని కంపెనీ యజమానులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ నిధుల వినియోగంపై పారదర్శకత ఉండేలా చూడాలంటూ ప్రభుత్వానికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. గుంటూరులో నక్షత్ర ప్రదర్శనశాల ఏర్పాటు చేయాలి: ఎమ్మెల్యే గల్లా మాధవితమ నగరంలో నక్షత్ర ప్రదర్శనశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి విజ్ఞప్తి చేశారు. అలాగే ఒక జంతు ప్రదర్శనశాల సైతం అవసరమని తనకు అనిపిస్తోందన్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు.. గుంటూరు వచ్చి తాము పులులు, సింహాలమని చెప్పుకుంటున్నారని ఆమె వ్యంగ్యంగా పేర్కొన్నారు. అందుకే గుంటూరులో జూ అవసరమని తనకు అనిపిస్తోందని చెప్పారు. గుంటూరులో జూ త్వరగా మంజూరు చేయాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గల్లా మాధవి విజ్ఞప్తి చేశారు. వినుకొండలో మైనార్టీ రెసిడెన్సియల్ స్కూల్, కాలేజి మంజూరు చేయాలి: ఎమ్మెల్యే ప్రత్తిపాటి2018లో పీఎం వికాస్ కింద రూ.18 కోట్ల రెసిడెన్షియల్ భవనానికి కేటాయించారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వెల్లడించారు. ఈ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి.. త్వరగా ప్రారంభించాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో 50 వేల మంది మైనార్టీలున్నారన్నారు. మైనార్టీ వర్గాల వాళ్లు మొదటి నుంచి తన వెంట నడుస్తున్నారని గుర్తు చేసుకున్నారు. తన నియోజకవర్గంలో వెయ్యి మంది మైనార్టీ బాలికలున్నారని గణాంకాలతో సహా ఎమ్మెల్యే ప్రత్తిపాటి వివరించారు.

# జగన్ హయాంలో వెలిగొండ ప్రాజెక్టును నిర్లక్ష్యంగా వదిలేశారు

**మార్కాపురం జిల్లా, ఫిబ్రవరి 25 :** జగన్ హయాంలో వెలిగొండ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యంగా వదిలేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ పనులు పూర్తి అయ్యాయని జగన్ దొంగ మాటలు చెప్పారని ఎద్దేవా చేశారు. పనులు పూర్తికాకుండానే జగన్ రిబ్బన్ కటింగ్ చేశారని సెటైర్లు గుప్పించారు. ఇక్కడి రైతులు సాగునీరు లేకుండా అనేక ఇబ్బందులు పడ్డారని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్టు వల్ల మార్కాపురం జిల్లాకు అనేక లాభాలు ఉన్నాయని వివరించారు. ఇవాళ(బుధవారం) మార్కాపురం జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. పోలవరం ప్రాజెక్టుతో ఏపీకి పూర్వ వైభవం..మార్కాపురం జిల్లా ప్రజలు తనకు ఘనస్వాగతం పలికారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ఏపీకి పూర్వ వైభవం వస్తుందని వ్యాఖ్యానించారు. పోలవరం జిల్లా ఇస్తానని చెప్పానని.. మాట నిలబెట్టుకున్నానని, అలాగే



మార్కాపురం, మదనపల్లె జిల్లాలు ఇచ్చామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే అందరూ సహకరించాలని కోరారు. ఏపీకి మేలు చేసేందుకే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తాను కలిశామని ప్రస్తావించారు. అరకు నుంచి ప్రకాశం జిల్లా వరకు కూటమిదే హవానని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు, మార్కాపురం జిల్లాలో నూరుశాతం స్ట్రైక్‌రేట్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. మార్కాపురం జిల్లా చేస్తానని చెప్పా.. మాట నిలబెట్టుకున్నానని తెలిపారు. మదనపల్లెకు కూడా న్యాయం చేస్తానని చెప్పా.. చేశానని ప్రస్తావించారు. మూడు వరాలు ఇచ్చేందుకు మార్కాపురం వచ్చానని తెలిపారు. 1995లో మార్కాపురం ప్రజల కష్టాలు తాను చూశానని గుర్తుచేశారు. వెలిగొండతో రైతుల జీవితాలు బాగుపడతాయి..వెలిగొండ ప్రాజెక్టుతో రైతుల జీవితాలు బాగుపడతాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2014 నుంచి 2019 మధ్య వెలిగొండ పనులను పరుగులు పెట్టించామని చెప్పారు. మార్కాపురం వెనుకబడిన ప్రాంతమని.. 1996 మార్చి 5వ తేదీన ఈ ప్రాంతానికి వచ్చానని.. ఎక్కడ చూసినా ఫ్లోరైడ్ నీళ్లు కనిపించేవని గుర్తుచేశారు. తమకు శ్రీశైలం నీళ్లు కావాలని ఆనాడు ప్రజలు అడిగారన్నారు. కృష్ణా జలాలు తీసుకొస్తానని ఆరోజు మాట ఇచ్చానని.. వెలిగొండకు ఫౌండేషన్ తానే వేశానని.. పూర్తిచేసే అవకాశం తనకే వచ్చిందని పేర్కొన్నారు. ఒట్టి మాటలు చెప్పి మోసం చేయడం తనకు రాదని చెప్పుకొచ్చారు. 2014 వరకు వెలిగొండ పనులు నత్తనడకన సాగాయని విమర్శించారు. 2014 నుంచి 2019 మధ్య పనులు పరుగులు పెట్టించానని తెలిపారు. వెలిగొండతో 4 లక్షల ఎకరాలకు పైగా సాగులోకి వస్తాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# పశువైద్యుల ఖాళీల భర్తీకి త్వరలో నోటిఫికేషన్.

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పశువైద్యుల (వెటర్నరీ డాక్టర్లు) పోస్టుల భర్తీకి కసరత్తు చేస్తోంది. ఈ విషయాన్ని ఏపీ వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అసెంబ్లీ లో వెల్లడించారు. త్వరలోనే పశువైద్యుల ఖాళీలను భర్తీ చేస్తా మని.. ఇందుకోసం మరికొన్ని రోజులలో నోటిఫికేషన్ ఇవ్వను న్నట్లు తెలిపారు. పశువైద్యుల భర్తీ అంశంపై ఆర్థికశాఖ అనుమ తి కోసం ఆర్థిక శాఖ అధికారుల వద్దకు ఫైల్ పంపించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. వెటర్నరీ ఆస్పత్రి భవనాల మరమ్మతుల కోసం ఏపీ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.25 కోట్లు కేటాయించిందని మంత్రి



వివరించారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మంగళవారం రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంతి, ఏలూరి సాంబశివరావు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, మురళీమోహన్ ఏపీలోని సదుపాయాలపై ప్రశ్నలు అడిగారు. ఈ నేపథ్యంలో ఆ ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన అచ్చెన్నాయుడు.. వైసీపీ హయాంలో అన్ని రంగాలను నాశనం చేశారని ఆరోపించారు. పశుసంవర్ధక శాఖ మంత్రిగా తాను బాధ్యతలు తీసుకునే సమయానికి వెటర్నరీ ఆస్పత్రులలో సిబ్బంది, మందులు, వైద్య పరికరాల కొరత ఉందని అన్నారు. పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ నుంచి ఆమోదం రాగానే.. నోటిఫికేషన్ విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ‘న్యాయ వ్యవస్థలో అవినీతి’పై ఎన్‌సీఈఆర్‌టీ బుక్‌లో ఛాప్టర్- సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు


ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి కొత్త సోషల్ సైన్స్ టెక్ట్స్ బుక్‌లో ‘న్యాయ వ్యవస్థలో అవినీతి’ అనే అధ్యాయాన్ని చేర్చడంపై సుప్రీం కోర్టు స్పందించింది. బుధవారం ఈ అంశాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించింది. ఇలాంటి అంశంపై సోషల్ సైన్స్ పుస్తకంలో అధ్యాయాన్ని చేర్చడం తీవ్ర ఆందోళనకర అంశమని దేశ సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. సీనియర్ అడ్వకేట్లు కపిల్ సిబాల్, అభిషేక్ ఎం సింఘ్వి ఈ అంశాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం పంచోలీలతో కూడిన ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. 8వ తరగతి పిల్లలకు న్యాయ వ్యవస్థలో అవినీతిపై పాఠాన్ని చెప్పబోతున్నారని, ఇది చింత కలిగించే అంశమని వారు తెలిపారు. బ్యూరోక్రసీ, రాజకీయ టూల్లో ఉన్న అవినీతి గురించి ఒక్క అంశాన్నీ ప్రస్తావించకుండా, కేవలం న్యాయవ్యవస్థలోనే అవినీతి జరుగుతోందని అన్నట్టుగా విద్యార్థులకు చూపించే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. దీన్ని సుమోటోగా స్వీకరించాలని సుప్రీంకోర్టు బెంచ్‌కు సిబల్, సింఘ్వి విన్నవించారు ఉద్దేశపూర్వక, ప్రణాళికాబద్ధ చర్యలాగే కనిపిస్తోందిదీనిపై ఘాటుగా స్పందించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, న్యాయవ్యవస్థకు అపకీర్తిని తెచ్చే అవకాశాన్ని తాను ఎవ్వరికీ ఇవ్వనని తేల్చి చెప్పారు. చట్టం తన పనిని తాను చేసుకుపోతుందని ఆయన స్పష్టం చేశారు. దేశ న్యాయ వ్యవస్థకు అధిపతిగా తన పనిని తాను చేశానని, న్యాయ వ్యవస్థలో అవినీతి అనే ఛాప్టర్‌ను సుమోటోగా సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకున్నానని వెల్లడించారు. ఇలాంటి అంశంపై సోషల్ సైన్స్ టెక్ట్స్ బుక్‌లో




ఛాప్టర్‌ను చేర్చడం అనేది ఉద్దేశపూర్వక, ప్రణాళికాబద్ధ చర్యలాగే కనిపిస్తోందని, దీనిపై ఇంకా ఎక్కువ మాట్లాడలేనని సీజేఐ అన్నారు. ఈ అంశాన్ని సుప్రీం కోర్టు దృష్టికి తీసుకొచ్చినందుకు కపిల్ సిబల్, అభిషేక్ ఎం సింఘ్విలను ఆయన అభినందించారు.ఎంత పెద్ద స్థానంలో ఉన్నవారైనా సరే, ఆ ఛాన్స్ ఇవ్వను“భారత న్యాయ వ్యవస్థ అధిపతిగా ఈ అంశంపై నాకు పూర్తి అవగాహన ఉంది. మేం ఒకరోజు పాటు ఎదురు చూస్తాం. కచ్చితంగా యావత్ న్యాయ వ్యవస్థకు ఆందోళన కలిగించే అంశం. న్యాయవాదులతో పాటు న్యాయమూర్తులకూ ఇది చింతించే విషయం. దీనిపై నాకు చాలా కాల్స్, మెసేజ్‌లు వస్తున్నాయి. అందుకే ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరిస్తున్నాను. ఎంత పెద్ద స్థానంలో ఉన్న వారైనా సరే, న్యాయ వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే అవకాశాన్ని నేను ఎవ్వరికీ ఇవ్వను. చట్టం తన పనిని తాను చేసుకుపోతుంది” అనే కీలక కామెంట్స్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేశారు. భారత రాజ్యాంగపు మౌలిక స్వరూపానికి వ్యతిరేకంగా ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి సోషల్ సైన్స్ టెక్ట్స్ బుక్ కనిపిస్తోందని న్యాయమూర్తి జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి వ్యాఖ్యానించారు.ఫిబ్రవరి 23నే విడుదలైన సోషల్ సైన్స్ పుస్తకంవాస్తవానికి ఎన్‌సీఈఆర్‌టీ 8వతరగతి కొత్త సోషల్ సైన్స్ టెక్ట్స్ బుక్ పార్ట్ – 2ను ఈ ఏడాది ఫిబ్రవరి 23నే విడుదల చేశారు. ‘ఎక్స్‌ప్లోరింగ్ సొసైటీ : ఇండియా అండ్ బియండ్’ అనే టైటిల్‌తో ఈ బుక్ వచ్చింది. ఇందులోనే ది రోల్ ఆఫ్ ది జ్యుడీషియరీ ఇన్ అవర్ సొసైటీ అనే వివాదాస్పద ఛాప్టర్ ఉంది. ఈ ఛాప్టర్‌లో జస్టిస్ డిలేయిడ్ ఈజ్ జస్టిస్ డినైడ్, కరప్షన్ ఇన్ ది జ్యుడీషియరీ అనే రెండు సెక్షన్లు ఉన్నాయి.

న్యాయవ్యవస్థలో అవినీతి, దేశంలో భారీగా పేరుకుపోయిన కోర్టు కేసులు, జడ్జీల కొరత, న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు వంటి అంశాలను ఈ ఛాప్టర్‌లో ప్రస్తావించారు. జడ్జీలకు ఒక ప్రవర్తనా నియమావళి ఉంటుందని, దాని ప్రకారం వాళ్లు కోర్టులో, బయట వ్యవహరించాల్సి ఉంటుందని ఈ ఛాప్టర్‌లో పేర్కొన్నారు. 1947లో జరిగిన భారత్ –పాక్ విభజన, జలియన్ వాలా బాగ్ ఉదంతం వంటి అంశాలపైనా ఈ పుస్తకంలో కొత్త కోణంలో విశ్లేషణను అందించారనే చర్చ జరుగుతోంది. దీని విక్రయాలు ఫిబ్రవరి 24న మొదలయ్యాయి. ఇక ఎన్‌సీఈఆర్‌టీ 8వతరగతి సోషల్ సైన్స్ బుక్ పార్ట్ 1ను 2025 జులైలో విడుదల చేశారు. ఈ పాత సోషల్ సైన్స్ టెక్ట్స్ బుక్‌లో న్యాయ వ్యవస్థ నిర్మాణ స్వరూపం,కోర్టుల పాత్ర అనే అంశాలను మాత్రమే ప్రస్తావించారు.

# బీజేపీ కీలుబొమ్మగా పోలీసు శాఖ



**చెన్నై:** తనపై అశ్లీలంగా విమర్శలు, వ్యాఖ్యలు చేసిన బీజేపీ స్థానిక నేతకు పోలీసులు మద్దతుగా వ్యవహరించడం గర్హనీయమని కరూర్ కాంగ్రెస్ ఎంపీ జ్యోతిమణి ఆరోపించారు. రాష్ట్ర పోలీసు శాఖలలో బీజేపీ నాయకులకు ఉన్న పలుకుబడిని చూసి దిగ్భ్రాంతి చెందుతున్నానని పేర్కొన్నారు. ఇటీవల కరూర్‌లో జరిగిన ఓ సభలో బీజేపీ జిల్లా శాఖ నాయకుడు సెంథిల్ నాధన్ కాంగ్రెస్ ఎంపీ జ్యోతిమణిపై అశ్లీల పదజాలంతో తీవ్ర విమర్శలు చేశారు. ఈ సంఘటన పట్ల బీజేపీ రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షుడు అన్నామలై తీవ్రంగా ఖండిస్తూ ప్రకటన కూడా చేశారు.ఈ నేపథ్యంలో తనపై అసభ్యపదజాలంతో విమర్శలు చేసిన సెంథిల్‌నాధన్‌పై ఎంపీ జ్యోతిమణి కరూర్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఆమె తన ఎక్స్ పేజీలో ఓ ప్రకటన జారీ చేస్తూ కరూరు జిల్లా పోలీసుల పనితీరు బీజేపీ నాయకులకు మద్దతునిచ్చే రీతిలో ఉందని, బాధ్యతాయుతమైన ఎంపీ పదవిలో ఉన్న తనపై బీజేపీ జిల్లా శాఖ నాయకుడు సెంథిల్‌నాధన్ బహిరంగంగా అసభ్య పదజాలంతో విమర్శలు చేసినా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గర్హనీయమని పేర్కొన్నారు. బీజేపీ నేత సెంథిల్‌నాధన్‌ను ఉద్దేశపూర్వకంగా కరూర్ పోలీసులు అరెస్టు చేయడం లేదని,అంతేకాకుండా ఆయనకు సులువుగా బెయిల్ లభించేందుకు అన్ని విధాలా సహకరిస్తుండటం సిగ్గుచేటైన విషయమని ఆమె మండిపడ్డారు. ఈ సంఘటనలను బట్టి పోలీసు శాఖ బీజేపీ చేతిలో కీలుబొమ్మలా వ్యవహరిస్తోందని తేటతెల్లం అవుతోందన్నారు. తమిళ ప్రజలు పన్నుల రూపేణా చెల్లించే ధనంలో వేతనాలు పొందుతూ బీజేపీ అడుగులకు మడుగులొత్తేలా పనిచేసే పోలీసు శాఖ అవసరమా? అని జ్యోతిమణి ప్రశ్నించారు. మహిళలను కాపాడాల్సిన పోలీసులు నేరగాళ్లను కాపాడుతున్నారని, పోలీసు శాఖలో బీజేపీకి ఉన్న పలుకుబడిని చూసి తాను తీవ్ర దిగ్భ్రాంతి చెందుతున్నానని ఆమె పేర్కొన్నారు.

# ఢిల్లీలో దారుణం.. భార్య, ముగ్గురు ఆడబిడ్డలను చంపి భర్త పరార్




**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ లో అత్యంత దారుణమైన ఘటన జరిగింది. ఇంట్లో నిద్రిస్తున్న మహిళ, మూడు, నాలుగు, ఐదేళ్ల వయసున్న ఆమె ముగ్గురు పిల్లలు హత్యకు గురయ్యారు. మృతురాలి భర్త పరారీలో ఉన్నాడు. దాంతో అతడే భార్యబిడ్డలను చంపి పారిపోయి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి చందన్ పార్క్ ఏరియాలో ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది.చందన్ పార్క్ ఏరియాలో ముంచన్ కెవాత్ తన భార్య, ముగ్గురు పిల్లలతో నివసిస్తున్నాడు. ఆజాద్‌పూర్ మండిలో కూరగాయలు విక్రయిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం స్థానికులు వారి ఇంటికి వెళ్లి చూసేసరికి.. ముంచన్ భార్య, ముగ్గురు చిన్నారులు రక్తపు మడుగులో విగతజీవులై పడిఉండటం కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.హంతకుడు పదునైన ఆయుధంతో వారి గొంతు కోసి చంపేసినట్లు గుర్తించారు. బాధితులు నిద్రలో ఉండగానే ఈ దాడి జరిగిందని, వారు ప్రతిఘటించే అవకాశం లేకుండా నిందితుడు ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఘటన జరిగినప్పటి నుంచి ముంచన్ పరారీలో ఉన్నాడు. అతని ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుండటంతో కుటుంబ కలహాల కారణంగానే అతడు ఈ దారుణానికి ఒడిగట్టి ఉంటాడని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారుమృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించిన అధికారులు, ప్రత్యేక బృందాలతో హంతకుడి కోసం వేట ప్రారంభించారు. సమీపంలోని సీసీటీవీ దృశ్యాలను సేకరించి నిందితుడి జాడ కోసం వెతుకుతున్నారు.


# పాత నేతలు శాశ్వతంగా ఉండలేరు- కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిందే’- డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు

**కర్ణాటక :**మంత్రివర్గంలోకి కొత్త రక్తానికి అవకాశం కల్పించాలని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. పాత తరం నాయకులు ఎప్పటికీ కొనసాగలేరని, పార్టీ భవిష్యత్తు కోసం తాజా ఆలోచనలు అవసరమని పేర్కొన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో పాల్గొన్న శివకుమార్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. తొలిసారి ఎన్నికైన ఎమ్మెల్యేలకు కేబినేట్‌లో స్థానం కల్పించాలన్న డిమాండ్‌కు మద్దతు తెలిపారు.తన కేబినేట్ సహచరుడు హెచ్‌సీ మహాదేవప్ప చేసిన దళిత ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాష్ట్రంలో నాయకత్వ మార్పు గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని శివకుమార్ తెలిపారు. మహాదేవప్ప చేసిన వ్యాఖ్యలను విన్నట్లు చెప్పారు. ఆయన హైకమాండ్‌కు దగ్గరగా ఉంటారని, మార్పునకు సంబంధించి మంత్రి మహదేవప్ప వద్ద సమాచారం ఉండి ఉంటుందని తెలిపారు. అందుకే దళిత నాయకుడు ముఖ్యమంత్రి కావాలని వ్యాఖ్యలు చేసి ఉంటారని అన్నారు. కానీ తన దగ్గర మాత్రం ఎలాంటి సమాచారం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా మంత్రుల వ్యాఖ్యలపై నిశ్శబ్దంగా ఉన్నారన్న విమర్శలపై శివకుమార్ స్పందించారు. మంత్రులు, ఎమ్మెల్యేలను నియంత్రించాల్సింది ముఖ్యమంత్రే అని తెలిపారు. పార్టీకి సంబంధించిన విషయాలను తాను ఎప్పటికప్పుడు అధిష్ఠానంతో చర్చిస్తూ వస్తున్నానని తెలిపారు.దిల్లీకి వెళ్తా– అందులో కొత్త ఏం లేదు : డీకేతనను, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను దిల్లీకి పిలిచారనే వార్తలపై స్పందిస్తూ, తనకు



ఎలాంటి కాల్స్ రాలేదని స్పష్టం చేశారు. తన శాఖకు సంబంధించిన పనుల కోసం దిల్లీకి వెళ్లాల్సి ఉందని శివకుమార్ తెలిపారు. మంత్రి సతీశ్ జార్ఖిహొళి సీనియరు నాయకుడని, తనతో కలిసి కార్యాధ్యక్షునిగా సేవలు అందించారని పేర్కొన్నారు. వారానికి ఒకసారైనా తామిద్దరం మాట్లాడుకుంటామన్నారు. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడమే మా నాయకులందరి ఏకైక అజెండా అని చెప్పారు.“నేను దిల్లీకి వెళ్తాను. దాని గురించి కొత్తగా ఏదైనా ఉందా? నేను ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు. నేను అనేక విద్యా సంస్థలను నిర్వహిస్తున్నా. ఆ విషయాలకు సంబంధించి నేను దిల్లీకి వెళ్తున్నా. హైకమాండ్ నాయకులను కూడా కలుస్తాను. అలాగే రాహుల్ గాంధీ, సోనియా గాంధీను కూడా కలుస్తా. ఇక మల్లికార్జున ఖర్గే ఇక్కడ బెంగళూరులో ఉంటారు. నేను ఆయనను ఇక్కడ కలుస్తాను’ అని డీకే తెలిపారు.మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో, తమకూ అవకాశం కల్పించాలని కోరుతూ తొలిసారి ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీఎం సిద్ధరామయ్య, శివకుమార్ సహా పార్టీ అధిష్ఠానానికి లేఖ రాశారు. ఈసారి 38 మందిని కొత్తగా అసెంబ్లీకి పంపడం ద్వారా ప్రజలు యువ నాయకత్వం కోరుకుంటున్నారని, ఆ మేరకు కనీసం నూతనంగా ఎన్నికైన ఐదుగురికి మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు. కొత్త ఎమ్మెల్యేల డిమాండ్‌కు పూర్తి మద్దతు ప్రకటించిన శివకుమార్ కేబినెట్‌లోకి కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.ఐదేళ్లూ నేనే సీఎంగా ఉంటా!గతేడాది, నవంబర్? 20తో కర్ణాటకలోని కాంగ్రెస్? ప్రభుత్వం తన ఐదేళ్ల పదవీకాలంలో సగం పూర్తి చేసుకుంది. దీంతో ముఖ్యమంత్రి పదవీపై గత కొద్దిరోజులుగా టాక్? నడుస్తోంది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్?లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగేలా అంగీకారానికి వచ్చారని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, ఈ ఊహాగానాలను సిద్ధరామయ్య ఖండించారు. ఐదేళ్లూ తానే సీఎంగా ఉంటానని పలుమార్లు స్పష్టం చేశారు. అదే సమయంలో డీకే కూడా ఈ విషయంపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని అనేక సార్లు చెప్పారు.

# లగ్జరీ టూర్‌కు బీఎస్‌ఎస్‌ఎల్ అధికారి ప్లాన్.. షో కాజ్ నోటీస్ జారీ




**న్యూఢిల్లీ:** బీఎస్‌ఎస్‌ఎల్ అధికారి ఒకరు లగ్జరీ టూర్‌కు ప్లాన్ వేశారు. కుటుంబ సమేత పర్యటన కోసం 50 మంది అధికారులను కేటాయించారు. పలు వాహనాలు, బాత్ కిట్లు, షేవింగ్ కిట్లు, టవల్స్‌తో పాటు లోదుస్తులు వంటివి ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఇది వైరల్ కావడంతో కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఆయనకు షో కాజ్ నోటీస్ జారీ చేసింది. 1987 బ్యాచ్ టెలికమ్యూనికేషన్ సర్వీస్ ఆఫీసర్ వివేక్ బంజాల్, బీఎస్‌ఎన్‌ఎల్‌లో డైరెక్టర్. ఫిబ్రవరి 25, 26 తేదీల్లో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో కుటుంబంతో కలిసి ఆధ్యాత్మిక పర్యటన చేయాలని ఆయన నిర్ణయించారు.కాగా, బీఎస్‌ఎన్‌ఎల్ డైరెక్టర్ వివేక్ బంజాల్, ప్రయాగ్‌రాజ్ పర్యటన కోసం విస్తృత, విలాసవంతమైన ఏర్పాట్లు చేయాలంటూ ఫిబ్రవరి 19న ఆదేశాలు జారీ అయ్యాయి. అందులో పాయింట్ టు పాయింట్ ప్రోటోకాల్ పాటించాలని పేర్కొన్నారు. 50 మందికి పైగా బీఎస్‌ఎన్‌ఎల్ అధికారులు, సిబ్బందికి నిర్దిష్ట బాధ్యతలు అప్పగించారు. ఆ అధికారి ప్రయాణం, ఆతిథ్య ఏర్పాట్లు, స్నానాల వద్ద సౌకర్యాలు, ఆలయాల సందర్శన సమయంలో సమన్వయం గురించి ప్రస్తావించారు.ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద పురుషులు, మహిళల స్నానాల కోసం 8 బాత్ కిట్లు, షేవింగ్ సెట్లు, టవల్స్, లోదుస్తులు, హెయిర్ ఆయిల్, దువ్వెనలు, పేస్ట్‌లు, బ్రష్‌లు వంటి వ్యక్తిగత సంరక్షణ వస్తువులు, వాటర్ బాటిల్స్, స్నాక్స్, రిఫ్రెష్‌మెంట్‌లు, భోజనాలు, ఫొటోగ్రఫీ, ఎస్కార్ట్ సేవలు వంటి ఇతర సౌకర్యాలు, ఏర్పాట్లు చేయాలని బీఎస్‌ఎన్‌ఎల్ అధికారులకు ఆదేశాలు అందాయి.అయితే ఈ ఆర్డర్ కాపీ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఒకవైపు బీఎస్‌ఎన్‌ఎల్ అప్పుల్లో కూరుకుపోగా ఆ సంస్థ డైరెక్టర్ లగ్జరీ టూర్‌కు విస్తృత ఏర్పాట్లపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ పర్యటనను వివేక్ బంజాల్ రద్దు చేసుకున్నారు.కేంద్ర కమ్యూనికేషన్ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ఆమోదయోగ్యం కాదని అన్నారు. ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ షో కాజ్ నోటీస్ జారీ చేసినట్లు చెప్పారు. ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# వివాదంలో బీఎస్‌ఎన్‌ఎల్ డైరెక్టర్ పర్యటన.. కేంద్రం షోకాజ్ నోటీసు

న్యూఢిల్లీ: భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ సీనియర్ డైరెక్టర్ వివేక్ బంజల్ వివాదంలో చిక్కుకున్నారు. యూపీలోని ప్రయాగ్ రాజ్ పర్యటనకు వెళ్లేందుకు ఆయన విస్తృత ఏర్పాట్లు చేసుకోవడం, ఇందుకు సంబంధించిన ఆయన చేసిన డిమాండ్లు వైరల్ కావడంతో కేంద్రం సీరియస్ అయింది. ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఈ వ్యవహారం తమకు దిగ్భ్రాంతి కలిగించిందని, ఇదెంతమాత్రం ఆమోదయోగ్యం కాదని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. అధికారి వివరణ తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.వివాదం ఇలా.షెడ్యూల్ ప్రకారం వివేక్ బంజాల్ ఈనెల 25–26 తేదీల్లో ప్రయాగ్‌రాజ్ పర్యటనకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఆయన పర్యటనకు ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ మేనేజర్ స్థాయి కార్యాలయం నుంచి ఆదేశాలు వెళ్లాయి. సుమారు 50 మంది బీఎస్‌ఎన్‌ఎల్ సిబ్బందిని కేటాయించాలని ఆ ఆదేశాల్లో



పేర్కొన్నారు. సిబ్బందికి 20 పనులు కూడా కేటాయించారు. ప్రయాగ్‌రాజ్‌లో అడుగుపెట్టగానే సంగమంలో స్నానం, పడవపై విహారం, హనుమాన్ మందిరం, అక్షయ్ వాత్, పాటల్పురి ఆలయాల దర్శనం చేయించడం వంటి పనులు సిబ్బంది చూసుకోవాల్సి ఉంటుంది. తువాలు, అండర్ గార్మెంట్స్, చెప్పులు, దువ్వెన, అద్దం, షాంపూ, ఆయిల్ బాటిల్, ఘాట్ వద్ద వినియోగానికి ఒక బెడ్‌షీటు వంటివి అందుబాటులో ఉంచాలి. హోటల్, సర్క్యూట్ హౌస్ వంటి సదుపాయాలు కల్పించాలి.బంజల్ పర్యటనకు సంబంధించిన ఆదేశాలు ఆన్‌లైన్‌లో వెలుగుచూడటంతో ఈ వ్యవహారం సంచలనమైంది. కేంద్ర వెంటనే చర్యలకు దిగడం, షోకాజ్ నోటీస్ జారీచేయడంలో బంజల్ పర్యటన రద్దయింది. అయితే, అధికారిక పర్యటనలో ఇచ్చే స్థాయీ ఉత్తర్వులనే తాము ఇచ్చినట్టు బీఎస్ఎన్ఎల్ ఇండియా వర్గాలు చెబుతున్నాయి.ఎవరీ బంజల్బంజల్ 1987 బ్యాచ్ ఇండియన్ టెలికమ్యూనికేషన్ సర్వీస్ అధికారి. ఎలక్ట్రానిక్స్‌లో బ్యాచిలర్ ఆఫ్ ఇంజినీరింగ్ డిగ్రీ, కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ డిగ్రీ చేసారు. ఎంబీఏ కూడా చదివారు. ఇండియాలో టెలికామ్ నెట్‌వర్క్ నిర్వహణలో 34 ఏళ్ల అనుభవం ఉంది.

# ఏప్రిల్ 1 నుంచి ఈ20 పెట్రోల్ విక్రయం తప్పనిసరి- కేంద్రం కీలక ఆదేశం

దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు 2026 ఏప్రిల్ 1 నుంచి 20శాతం వరకు ఇథనాల్ కలిపిన పెట్రోల్ (ఈ20), కనీసం రిసెర్చ్ ఆక్టేన్‌నంబర్ (ఆర్‌ఓఎన్) 95 కలిగిన ఇంధనాన్ని మాత్రమే విక్రయించాలని కేంద్రం ఆదేశించింది. 2026 ఫిబ్రవరి 17న చమురు మంత్రిత్వశాఖ విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్? (బీఐఎస్) నిర్దేశిత ప్రమాణాల ప్రకారం, 20 శాతం వరకు ఇథనాలు మిశ్రమం, కనీసం రాన్ 95 కలిగిన పెట్రోల్?ను మాత్రమే చమురు సంస్థలు దేశవ్యాప్తంగా విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. అయితే ప్రత్యేక పరిస్థితుల్లో, కొన్ని నిర్దిష్ట ప్రాంతాలకు పరిమిత కాలంపాటు ఈ నిబంధన నుంచి



మినహాయింపు ఇచ్చే అధికారం కేంద్రానికి ఉంటుందని స్పష్టం చేసింది.ఇథనాల్ ఎందుకు కలపాలి?ఇథనాల్?ను చెరకు, మొక్కజొన్న, ఇతర ధాన్యాల నుంచి తయారు చేస్తారు. అందుకే దీనిని పునరుత్పాదక ఇంధన వనరు అని చెప్పవచ్చు. పైగా దీనిని దేశీయంగా తయారు చేయవచ్చు. సాధారణ పెట్రోల్ కంటే ఇది తక్కువ కాలుష్యాన్ని విడుదల చేస్తుంది. దేశంలో చమురు దిగుమతులు తగ్గించడంతోపాటు, కాలుష్య ఉద్గారాలను తగ్గించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఇథనాల్ బ్లెండింగ్?ను తప్పనిసరి చేసింది. ఈ నిర్ణయం చెరకు, మొక్కజొన్న, సహా అగ్రికల్చర్ సర్ప్లస్‌కు డిమాండ్‌ను పెంచి, ప్రభావం?2023–25 నుంచి భారత దేశంలో తయారైన మెజారిటీ వాహనాలు ఈ20 ఇంధనంతో నడిచేలా రూపొందించారు. కనుక వాటికి ఎటువంటి ఉండవని పరిశ్రమ నిపుణులు చెబుతున్నారు. నాకింగ్‌ను తట్టుకునే సామర్థ్యం పెరుగుతుంది.


# ముంబైలో పెరుగుతున్న వాయు కాలుష్యం.. దిగజారిన గాలి నాణ్యత

**ముంబై:** దేశ రాజధాని ఢిల్లీతో పోటీపడుతూ వాణిజ్య రాజధాని ముంబైలో కూడా వాయుకాలుష్యం పెరిగిపోతోంది. రోజూ గాలి నాణ్యత పడిపోతోంది. ఈ విషయాన్ని తాజా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) నివేదిక తేల్చింది. ఇటీవల ఏక్యూఐ ఏకంగా కొన్నిచోట్ల 300 పాయింట్లు దాటింది. సాధారణంగా 50 లోపు ఉంటే ఆరోగ్యం. 51–100 వరకు ఉంటే ఫర్వాలేదు. కానీ, 100 దాటితే ఆందోళనకరం. అలాంటిది ముంబైలో ఏక్యూఐ వారం రోజులుగా 100 పైనే నమోదవుతోంది.

ఈ నెల 17న 123, 18న 78, 19న 153, 20న 318, 21న 259, 22న 240, 23న 190, 24న 250 పాయింట్లుగా నమోదైంది. ఈ తరహాలో వాయు కాలుష్యం శీతాకాలంలో, ఢిల్లీలో నమోదవుతుంటుంది. అయితే, ఇప్పుడు ఇది ముంబైలోనూ మొదలవ్వడం ఆందోళనకరం. సాధారణంగా ముంబైలో చేపల వాసన, సముద్ర నీటి నుంచి వచ్చే ఉప్పు గాలి వంటివి ఇబ్బంది పెడుతుంటాయి. కానీ, ఇప్పుడు అక్కడి ప్రజలు వాయు కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నారు. దీనికి చుట్టుపక్కల ప్రాంతాల్లో రైతులు పంట వ్యర్థాలను తగలబెట్టడం, సిటీలో చెత్తను తగలబెట్టడం ప్రధాన కారణాలుగా నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే నిర్మాణ రంగం నుంచి వచ్చే సన్నని ఇసుక, రోడ్లపై నుంచి లేచే మట్టి వంటివి కూడా వాయుకాలుష్యానికి కారణాలు. ముంబైలో బిల్డింగుల కూల్చివేతలు, కొత్తవి నిర్మించడాలు నిత్యం జరుగుతూనే ఉంటాయి. వీటికి సంబంధించి సిమెంట్, ఇసుక వంటి వ్యర్థాలు గాలిలో ఎక్కువగా కలిసిపోతున్నాయి.

# భారత్-పాక్ యుద్ధాన్ని ఆపకపోయి ఉంటే.. డొనాల్డ్ ట్రంప్ ఏం చెప్పారంటే

**అమెరికా :** గతేడాది భారత్-పాక్ దేశాల మధ్య తలెత్తిన ఉద్రిక్తతల గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి మాట్లాడారు. ఈ రెండు దేశాల మధ్య జరగాల్సిన అణు యుద్ధాన్ని తానే ఆపానని మరోసారి చెప్పుకున్నారు. అయితే ఆ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు కాస్త గందరగోళానికి తెరతీశాయి. తాను జోక్యం చేసుకోకపోయి ఉంటే పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రాణాలు కోల్పోయి ఉండేవారిని అర్థం వచ్చేలా మాట్లాడారు. అయితే ట్రంప్ చెప్పాలనుకున్నది అది కాదు అధికారంలోకి వచ్చిన పది నెలల్లో తాను ఎనిమిది యుద్ధాలను ఆపానని అమెరికా కాంగ్రెస్ ‘స్టేట్ ఆఫ్ యూనియన్’ ప్రసంగంలో ట్రంప్ చెప్పారు. ఆ సందర్భంగా భారత్-పాక్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతల గురించి మాట్లాడారు. ‘పాకిస్థాన్ ప్రధాని



చెప్పారు.. నేను లేకపోతే 35 మిలియన్ల మంది ప్రాణాలు కోల్పోయేవారని’ అని చెప్పాలనుకున్నారు. అయితే ఆయన మాటల మధ్య విరామం లేకపోవడంతో ‘నేను లేకపోతే పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పోయేవారని 35 మిలియన్ల మంది చెప్పారు’ అనే అర్థం ధ్వనించింది .ట్రంప్ మాటల నేపథ్యంలో చాలా గందరగోళం నెలకొందికాగా, ట్రంప్ వ్యాఖ్యలపై పాకిస్థాన్‌లో కూడా ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవుతున్నాయి. యుద్ధాన్ని ఆపాలని ప్రధాని షరీఫ్ వేడుకోవడంపై సోషల్ మీడియా వేదికగా ట్రోలింగ్ జరుగుతోంది. పాక్ పరువు తీసేలా ట్రంప్ మాట్లాడుతున్నా ఒక్కసారి కూడా ప్రధాని ఎందుకు స్పందించడం లేదని చాలా మంది అడుగుతున్నారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 1

గురువారం,
ఫిబ్రవరి 26, 2026

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# టీమిండియా సెమీస్ చేరాలంటే.. ఇక ఆయన రంగంలోకి దిగాల్సిందే..




టీ20 ప్రపంచకప్ 2026 సెమీఫైనల్స్ కు టీమిండియా అర్హత సాధించడంపై ప్రస్తుతం సందిగ్ధత నెలకొంది. దక్షిణాఫ్రికా చేతిలో ఓడిపోవడం, టీమిండియా రన్ రేట్ మైనస్ లో ఉండటం దీనికి ప్రధాన కారణాలు. అలాగే, జింబాబ్వేపై వెస్టిండీస్ 100కు పైగా పరుగుల తేడాతో విజయం సాధించడంతో టీమిండియాపై ఒత్తిడి మరింత పెరిగింది. సెమీఫైనల్స్ కు చేరాలంటే భారత జట్టుకు కొన్ని మార్గాలున్నాయి.ముఖ్యంగా, ఫిబ్రవరి 26వ తేదీన అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా దక్షిణాఫ్రికా వర్సెస్ వెస్టిండీస్ మధ్య జరగనున్న మ్యాచ్ ఫలితం కీలకం. ఆ మ్యాచ్ లో దక్షిణాఫ్రికా గెలిచి వెస్టిండీస్ ను ఓడించాలి. ముఖ్యంగా, ఫిబ్రవరి 26వ తేదీన అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా దక్షిణాఫ్రికా వర్సెస్ వెస్టిండీస్ మధ్య జరగనున్న మ్యాచ్ ఫలితం కీలకం. ఆ మ్యాచ్ లో దక్షిణాఫ్రికా గెలిచి వెస్టిండీస్ ను ఓడించాలి.ఇదే సమయంలో, టీమిండియా తన తదుపరి రెండు మ్యాచ్ లను జింబాబ్వే, వెస్టిండీస్ పై భారీ విజయాలతో ముగించాల్సి ఉంది. ఒకవేళ ఫిబ్రవరి 26న జరిగే మ్యాచ్ లో వెస్టిండీస్ విజయం సాధిస్తే, టీమిండియా సెమీఫైనల్ అవకాశాలు దాదాపు అసాధ్యం అవుతాయి.ఇదే సమయంలో, టీమిండియా తన తదుపరి రెండు మ్యాచ్ లను జింబాబ్వే, వెస్టిండీస్ పై భారీ విజయాలతో ముగించాల్సి ఉంది. ఒకవేళ ఫిబ్రవరి 26న జరిగే మ్యాచ్ లో వెస్టిండీస్ విజయం సాధిస్తే, టీమిండియా సెమీఫైనల్ అవకాశాలు దాదాపు అసాధ్యం అవుతాయి.వర్షం కూడా టీమిండియాకు అనుకూలంగా మారవచ్చు. దక్షిణాఫ్రికా వర్సెస్ వెస్టిండీస్ మధ్య మ్యాచ్ వర్షం కారణంగా రద్దయితే, టీమిండియా తన తదుపరి రెండు మ్యాచ్లలో గెలిస్తే సెమీఫైనల్స్ కు సులభంగా చేరుకుంటుంది.


వర్షం కూడా టీమిండియాకు అనుకూలంగా మారవచ్చు. దక్షిణాఫ్రికా వర్సెస్ వెస్టిండీస్ మధ్య మ్యాచ్ వర్షం కారణంగా రద్దయితే, టీమిండియా తన తదుపరి రెండు మ్యాచ్లలో గెలిస్తే సెమీఫైనల్స్ కు సులభంగా చేరుకుంటుంది.ప్రస్తుతం ఉన్న క్లిష్ట పరిస్థితుల్లో, దక్షిణాఫ్రికా-వెస్టిండీస్ మ్యాచ్ కు వరుణుడు అడ్డుపడటం టీమిండియా ఆశలను సజీవంగా ఉంచుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.ప్రస్తుతం ఉన్న క్లిష్ట పరిస్థితుల్లో, దక్షిణాఫ్రికా-వెస్టిండీస్ మ్యాచ్ కు వరుణుడు అడ్డుపడటం టీమిండియా ఆశలను సజీవంగా ఉంచుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఆదాయపు పన్నులో ఈ 8 రకాల నోటీసుల గురించి మీకు తెలుసా మీకు కూడా వచ్చిందా




: భారతదేశంలో ఆదాయపు పన్ను రిటర్న్ (దాఖలు చేసే వ్యక్తులకు తరచుగా ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసులు అందుతాయి. ఈ నోటీసులను వివిధ కారణాల వల్ల పంపవచ్చు. ప్రతి నోటీసుకు వేరే అర్థం ఉంటుంది. అందువల్ల భయపడాల్సిన అవసరం లేదు. అదనపు సమాచారం లేదా స్పష్టత కోసం ఆదాయపు పన్ను శాఖ కూడా చాలా నోటీసులను పంపుతుంది. అందుకే ప్రతి నోటీసు ఉద్దేశ్యం భిన్నంగా ఉంటుంది.ఆదాయపు పన్ను సెక్షన్ 142(1) నోటీసు: మీ రిటర్న్‌లో చేసిన క్లెయిమ్‌లకు మద్దతుగా పన్ను అధికారి అదనపు సమాచారం లేదా పత్రాలను కోరినప్పుడు ఆదాయపు పన్ను సెక్షన్ 142(1) నోటీసు పంపుతుంది. మీరు దాఖలు చేసిన రిటర్న్‌కు సంబంధించి శాఖ అదనపు సమాచారం కోరినప్పుడు ఈ పరిస్థితి తలెత్తుతుంది. అదనంగా ×ు= దాఖలు చేయడంలో విఫలమైనందుకు కూడా ఈ నోటీసు పంపుతుంది.ఆదాయపు పన్ను సెక్షన్ 133(6) నోటీసు: మీ ఆదాయం ప్రాథమిక మినహాయింపు పరిమితిని మించిపోయినప్పుడు, మీరు ఇంకా మీ ఐటీఆర్ దాఖలు చేయనప్పుడు ఆదాయపు పన్ను విభాగం 133(6) నోటీసు పంపుతుంది. మీ ఐటీఆర్‌లో మీ ఆదాయం సరిగ్గా నివేదించబడనప్పుడు లేదా మీ ఖర్చులు మీ ఆదాయం కంటే గణనీయంగా ఎక్కువగా ఉన్నట్లు కనిపించినప్పుడు కూడా నోటీసు రావచ్చు.మీరు ఇలా చేశారంటే ప్రతి నెల మీ అకౌంట్లో రూ.5000 జమ.ఆదాయపు పన్ను సెక్షన్ 143(1) నోటీసు: ఆదాయపు పన్ను సెక్షన్ 143(1) నోటీసులో మీరు దాఖలు చేసిన రిటర్న్‌లోని లెక్కలతో దాని ఆదాయ లెక్కలు సరిపోతాయో లేదో శాఖ మీకు తెలియజేస్తుంది. ఈ నోటీసు తరచుగా సమాచారం కోసం మాత్రమే అందజేస్తారు.ఆదాయపు పన్ను సెక్షన్ 143(2) నోటీసు: సెక్షన్ 143(1) నోటీసు తర్వాత ఆదాయపు పన్ను సెక్షన్ 143(2) నోటీసు జారీ చేస్తుంది. మీరు సెక్షన్ 143(1) నోటీసుకు స్పందించనప్పుడు లేదా మీ ప్రతిస్పందన సంతృప్తికరంగా ఉంటే ఈ నోటీసు అందుతుంది. ఈ నోటీసు తరచుగా వివరాలను అభ్యర్థిస్తుంది.ఆదాయపు పన్ను సెక్షన్ 148 నోటీసు: మీరు మీ ఆదాయంలో కొంత భాగాన్ని దాచిపెట్టారని లేదా మీ ఆదాయానికి సంబంధించి తప్పుడు సమాచారాన్ని అందించారని డిపార్ట్‌మెంట్ విశ్వసించినప్పుడు ఆదాయపు పన్ను సెక్షన్ 148 నోటీసు పంపుతుంది.ఆదాయపు పన్ను సెక్షన్ 245 నోటీసు: ఆదాయపు పన్ను విభాగం 245 నోటీసును కేవలం సమాచారం కోసం శాఖ జారీ చేస్తుంది. ఉదాహరణకు మీరు ఒక సంవత్సరంలో వాపసు అందుకుంటే, మరొక సంవత్సరంలో పన్ను చెల్లించాల్సి ఉంటే ఆ పెండింగ్ పన్నుకు వ్యతిరేకంగా శాఖ మీ వాపసును సర్దుబాటు చేయవచ్చు. దీని గురించి మీకు తెలియజేయడానికి శాఖ ఈ నోటీసును జారీ చేస్తుంది.ఆదాయపు పన్ను సెక్షన్ 156 నోటీసు: అసెస్‌మెంట్ సంవత్సరం పూర్తయిన తర్వాత పన్ను, వడ్డీ లేదా జరిమానా మొత్తాలు చెల్లించాల్సి ఉంటే మీకు డిమాండ్ నోటీసు పంపుతుంది. ఈ నోటీసు ఆదాయపు పన్ను సెక్షన్ 156 నోటీసు కిందకు వస్తుంది.ఆదాయపు పన్ను సెక్షన్ 139(9) నోటీసు: మీరు దాఖలు చేసిన ఐటీఆర్‌లో ఏదైనా లోపం లేదా లోపం కనిపిస్తే దానిని డిఫెక్టివ్ రిటర్న్ అంటారు. ఈ నోటీసును డిపార్ట్‌మెంట్ పంపుతుంది. దానిని సరిదిద్దడానికి మీకు అవకాశం ఇస్తుంది.

# 3 ఓవర్లలో 3 వికెట్లు.. పవర్‌ప్లేలో ప్రపంచ రికార్డుతో ఉగ్రతాండవం.. ఎవరంటే?




: పాకిస్తాన్ స్టార్ ఫాస్ట్ బౌలర్ షాహీన్ షా అఫ్రిది తన పాత ఫామ్‌కు తిరిగొచ్చినట్లు కనిపిస్తోంది. ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 వరల్డ్ కప్ 2026 సూపర్-8 మ్యాచ్‌లో పవర్‌ప్లేలోనే అద్భుతంగా బౌలింగ్ చేసి మ్యాచ్ ఆరంభంలోనే ఇంగ్లాండ్‌ను షాక్‌కు గురి చేశాడు. మూడు ఓవర్లలో మూడు వికెట్లు తీసి, వరల్డ్ రికార్డ్‌ను కూడా తన పేరిట రాసుకున్నాడు.ఇంగ్లాండ్ 165 పరుగుల లక్ష్యంతో చేజింగ్‌కు దిగిన వేళ, మ్యాచ్‌కు ముందు పేలవ ఫాంతో కనిపించిన షాహీన్ అఫ్రిది, ఇంగ్లాండ్ బ్యాటర్లను క్రీజ్‌పై నిలబడటం కూడా కష్టంగా మారేలా బౌలింగ్ చేశాడు. తొలి బంతి నుంచే పాత షాహీన్ అవతారం కనిపించింది.పవర్‌ప్లేలో 3 ఓవర్లలో 3 వికెట్లు.సెమీఫైనల్ కలతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను పవర్‌ప్లేలోనే షాహీన్ అఫ్రిది ఛిన్నాభిన్నం చేశాడు. తొలి ఓవర్ వేసిన షాహీన్, మొదటి బంతికే ఫిల్ సాల్ట్‌ను ఔట్ చేశాడు. టీ20 అంతర్జాతీయాల్లో తొలి బంతికే అత్యధిక వికెట్లు తీసిన రికార్డ్ ఇప్పటికే అతని పేరిట ఉంది. ఇప్పుడు ఆ రికార్డును మరింత పెంచుకున్నాడు. అంతేకాదు, టీ20 వరల్డ్ కప్‌లో తొలి ఓవర్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కూడా షాహీన్ నిలిచాడు.

రెండో ఓవర్‌లో ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్‌ను పెవిలియన్‌కు పంపించాడు. మూడో ఓవర్‌ను కూడా పవర్‌ప్లేలోనే వేసిన షాహీన్, జాకబ్ బెతెల్‌ను ఔట్ చేశాడు. ఈ విధంగా పవర్‌ప్లేలో వేసిన మూడు ఓవర్లలో 13 పరుగులు మాత్రమే ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్ పవర్‌ప్లేలోనే కేవలం 35 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయింది.వరల్డ్ రికార్డ్ బద్దలు..ఇంగ్లాండ్‌పై పవర్‌ప్లేలో తీసిన మూడు వికెట్లతో షాహీన్ షా అఫ్రిది కగిసో రబాడా పేరిట ఉన్న వరల్డ్ రికార్డ్‌ను బద్దలు కొట్టాడు. ఇప్పుడు పురుషుల టీ20 వరల్డ్ కప్‌లో పవర్‌ప్లేలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా షాహీన్ అఫ్రిది నిలిచాడు. ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌కు ముందు వరకు పవర్‌ప్లేలో షాహీన్‌కు 15 వికెట్లు ఉండగా, కగిసో రబాడా వద్ద 16 వికెట్ల రికార్డ్ ఉండేది. ఇంగ్లాండ్‌పై మూడు వికెట్లు పడగొట్టడంతో షాహీన్ పవర్‌ప్లే వికెట్ల సంఖ్య 18కి చేరింది.

# కాస్త పెట్టుబడి పెట్టగలిగితే లక్షల సంపాదించే బిజినెస్ ఇది! డిమాండ్‌కు కొదవే లేదు



ఈ ఉద్యోగాలు ఏం చేస్తాం.. గొడ్డు జాకిరీ అని ఫీల్ అయ్యే చాలా మందికి ఉండే ఆలోచన ఏంటంటే.. ఒక మంచి బిజినెస్ చేయాలని. కానీ అందరికి దగ్గర పెట్టుబడికి పైసలు ఉండవు. అప్పటి వరకు జాబ్‌తో వారి చుట్టు అల్లుకుపోయిన ఖర్చులు, ఫ్యామిల రీజన్స్‌తో కొత్తగా వ్యాపారం మొదలుపెట్టి రిస్క్ చేయలేరు. అయితే రిస్క్ అయినా పర్లేదు బిజినెస్ చేయాల్సిందే అనే మొండి పట్టుదలతో కొంతమంది ఉంటారు. అలాంటి వారు మీరైతే.. మీ వద్ద కాస్త పెట్టుబడి పెట్టే స్థోమత ఉంటే ఓ సూపర్ బిజినెస్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం..డెయిర్ ఫామ్ బిజినెస్.. చాలా మంది ఇది రైతులు చేసే పాల వ్యాపారం అనుకుంటారు. కానీ, ఇప్పుడు ట్రెండ్ మారింది. డెయిరీ ఫామ్ అంటే ఇప్పుడు లక్షలు కురిపించే ఓ బంగారు బాతు. సరిగ్గా ప్లాన్ చేయాలే కానీ ఇందులో చాలా డబ్బు ఉంది. ఎందుకంటే ప్రస్తుతం ఉన్న జనాభాకు పాలు, పాల ఉత్పత్తులు తీర్చడం ఆల్రెడీ ఈ వ్యాపారంలో ఉన్న వారి వల్ల అవ్వడం లేదు. పాలకు, పాల పదార్థాలకు అంత విపరీతమైన డిమాండ్ ఉంది. ఈ డిమాండ్‌ను కాస్త తీరుస్తూ.. డబ్బు సంపాదించాలంటే డెయిరీ ఫామ్ ఇప్పుడు ఓ గోల్డెన్ ఆపర్చునిటీ.అయితే డెయిరీ ఫామ్‌ను మరీ భారీ ఎత్తున కాకుండా ఓ 20 గేదెలతో స్టార్ట్ చేయడం మంచిది. అలాగే మీరే పూర్తిగా పని చేయాల్సిన అవసరం లేకుండా బీహార్, మహారాష్ట్ర నుంచి ఓ జంటను ఏడాదికి ఇంత అని మాట్లాడుకొని ఫామ్‌లో పనికి పెట్టొచ్చు. వారు నిత్యం అక్కడే ఉండటం వల్ల పని సాఫీగా సాగుతుంది. అయితే ఈ బిజినెస్ స్టార్ట్ చేసేందుకు షెడ్డు నిర్మాణం, గేదెల కొనుగోలు, దాణా, పని వారికి అంతా కలిపి ఓ రూ.10 లక్షలు ఆరంభ పెట్టుబడిగా అవుతుంది. సొంత భూమి ఉంటే ఓకే.. లేదంటే లీజ్‌కు తీసుకునేందుకు మరి కొంత ఖర్చు అవుతుంది. మరి మీ దగ్గర రూ.10 లక్షలు ఉన్నా, లేదా లోన్ తీసుకొని అయినా ఈ బిజినెస్‌ను ప్రారంభించి, అకింతభావంతో కష్టపడి పని చేస్తే మంచి లాభాలు చూడొచ్చు. పైగా ఈ బిజినెస్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆర్థిక సహాయం అందజేస్తాయి. వాటికి సంబంధించి ముద్రా వంటి లోన్ స్కీమ్స్ కూడా అందుబాటులో ఉన్నాయి.

# 50 బంతుల్లో పాకిస్తాన్ ఇజ్జత్ పాయే.



ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ టీ20 వరల్డ్ కప్ 2026లో చరిత్ర సృష్టించాడు. సెమీఫైనల్ టికెట్ ఖాయం అయ్యే కీలక మ్యాచ్‌ను ఎంచుకుని, పాకిస్తాన్‌పై అద్భుతమైన శతకం బాది 3 భారీ రికార్డులు నెలకొల్పాడు. కీలక మ్యాచ్ అంటే భారీ ఇన్నింగ్స్ ఆడే కెప్టెన్ ఎలా ఉండాలో హ్యారీ బ్రూక్ మరోసారి నిరూపించాడుపాకిస్తాన్‌పై విజయం ఇంగ్లాండ్‌కు సెమీఫైనల్ చేరడానికి అత్యంత కీలకం. ఆ అవసరాన్ని అర్థం చేసుకున్న హ్యారీ బ్రూక్, కష్టకాలంలో జట్టును ముందుకు నడిపించే కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడాడు. తన శతకంతో పాకిస్తాన్‌ను ఓడించడమే కాదు, ఇంగ్లాండ్‌ను సెమీఫైనల్‌కు చేర్చడమే కాకుండా మరో మూడు ఘనతలను కూడా సాధించాడు.

పాకిస్తాన్‌పై హ్యారీ బ్రూక్ శతకం..హ్యారీ బ్రూక్ పాకిస్తాన్‌పై 51 బంతుల్లో 100 పరుగులు చేశాడు. 196.07 స్ట్రైక్‌రేట్‌తో ఆడిన ఈ ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 4 సిక్సర్లు బాది ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఇది హ్యారీ బ్రూక్ టీ20 అంతర్జాతీయ కెరీర్‌లో తొలి శతకం కావడం విశేషం.హ్యారీ బ్రూక్ సాధించిన 3 రికార్డులుటీ20 వరల్డ్ కప్‌లో శతకం చేసిన తొలికెప్టెన్‌టీ20 వరల్డ్ కప్ చరిత్రలో శతకం చేసిన తొలి కెప్టెన్‌గా హ్యారీ బ్రూక్ రికార్డు సృష్టించాడు.మూడు ఫార్మాట్లలో శతకాలు చేసిన ఇంగ్లాండ్ మూడో ఆటగాడు..టెస్ట్, వన్డే, టీ20 -- మూడు ఫార్మాట్లలో శతకాలు చేసిన ఇంగ్లాండ్ జట్టు మూడో ఆటగాడిగా బ్రూక్ గుర్తింపు పొందాడు.

టీ20 వరల్డ్ కప్‌లో రెండో వేగవంతమైన శతకానికి సమం..

బ్రూక్ శతకం 50 బంతుల్లో పూర్తయింది. దీంతో టీ20 వరల్డ్ కప్ చరిత్రలో రెండో వేగవంతమైన శతకానికి సమం చేసిన ఆటగాడిగా నిలిచాడు.ఇది కూడా చదవండి: ×చీణ జం ాూ: సూర్య, గంభీర్ తీసుకున్న ఈ ఒక్క నిర్ణయమే.. టీమిండియా ఓటమికి కారణం: అశ్విన్‌కష్టసమయంలో కెప్టెన్ ఇన్నింగ్స్..ఈ శతకం ప్రత్యేకంగా నిలిచింది. ఎందుకంటే అది పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో కష్టసమయంలో వచ్చింది. ఇంగ్లాండ్ 58 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి ఒత్తిడిలో పడిన వేళ, బ్రూక్ ఒంటరిగా జట్టును ఆదుకున్నాడు. ముందుగా ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. ఆ తర్వాత వేగం పెంచి మ్యాచ్‌ను పాకిస్తాన్ చేతుల్లో నుంచి లాగేసుకున్నాడు. అతని ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో ఇంగ్లాండ్ సెమీఫైనల్‌కు చేరడంలో కీలక పాత్ర పోషించాడు.

# లైఫ్ ఇన్సూరెన్స్ ఏ వయసులో తీసుకుంటే ఎక్కువ మేలు!




మీరు లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకోవాలని ఆలోచిస్తుంటే ముందుగా ఈ విషయం తెలుసుకోవడం ముఖ్యం. ఇన్సూరెన్స్ అనేది, మీరు లేనప్పుడు మీ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించే ఆర్థిక భద్రతా వలయం. ప్రతి వ్యక్తి జీవిత బీమా తీసుకోవాలి. అయితే ఈ లైఫ్ ఇన్సూరెన్స్ అనేది తీసుకోవడానికి సరైన వయస్సు ఏది? ఏ వయస్సులో లేదా ఎంత వయస్సు వరకు జీవిత బీమా తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది? ఇలాంటి ప్రశ్నలకు నిపుణులు ఇస్తున్న సమాధానం ఏంటో ఇప్పుడు చూద్దాం..తరచుగా 20 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులు లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకోరు. ఇది మీ కెరీర్ ప్రారంభం మాత్రమే. ఇప్పుడే ఆదా చేయడం, రుణాలు తీసుకోవడం, తిరిగి చెల్లించడం చాలా ముఖ్యం, కానీ జీవిత బీమా తీసుకోవడానికి ఉత్తమ సమయం దాని అవసరం తక్కువగా ఉన్నప్పుడే. బీమా కంపెనీలు ప్రీమియం నిర్ణయించేటప్పుడు మీ వయస్సు, ఆరోగ్యానికి అత్యంత ప్రాముఖ్యత ఇస్తాయి. మీరు ఎంత చిన్నవారు, ఎంత ఆరోగ్యంగా ఉంటే ప్రీమియం అంత తక్కువగా ఉంటుంది. మరోవైపు మీరు టర్మ్ ప్లాన్ తీసుకుంటే దాని ప్రీమియం మొత్తం పాలసీ కాలానికి దాదాపుగా స్థిరంగా ఉంటుంది.మీరు 21 సంవత్సరాల వయస్సులో రూ.1 కోటి టర్మ్ ప్లాన్ తీసుకుంటే, ప్రీమియం నెలకు దాదాపు రూ.500-600 ఉండవచ్చు. 31 సంవత్సరాల వయస్సులో అదే ప్రీమియం దాదాపు రూ.1,000 కి చేరుకోవచ్చు. అంతేకాకుండా 41 సంవత్సరాల వయస్సులో ఇది రూ.1,900 లేదా అంతకంటే ఎక్కువ కావచ్చు. దీని అర్థం వయస్సుతో పాటు ప్రీమియం అనేక రెట్లు పెరగవచ్చు. అటువంటి పరిస్థితిలో మీరు ముందుగానే బీమా తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉండవచ్చు, తద్వారా మీరు తక్కువ ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. 30 సంవత్సరాల వయస్సులో మీకు చాలా బాధ్యతలు ఉండవచ్చు. వీటిలో రుణాలు, పిల్లల చదువు, తల్లిదండ్రుల ఖర్చులు ఉన్నాయి. ఈ పరిస్థితిలో అధిక ప్రీమియంలు మీకు భారంగా మారవచ్చు.చాలా మంది 20, 30 ఏళ్ల ప్రారంభంలో ఆరోగ్యంగా ఉంటారు. ఈ వయస్సులో బీమా పొందడం సులభం, వైద్య పరీక్షలు తక్కువ క్లిష్టంగా ఉంటాయి. తిరస్కరణ ప్రమాదం కూడా తక్కువగా ఉంటుంది. వయస్సుతో పాటు వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది, ఇది ప్రీమియంలను ఖరీదైనదిగా చేస్తుంది.

## పుత్తడి బొమ్మ..! చీర కట్టులో కట్టిపడేస్తున్న కన్నడ భామ రుక్మిణి వసంత్



కన్నడ ఇండస్ట్రీలో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది ముద్దుగుమ్మ రుక్మిణి వసంత్. సప్తసముద్రాల దాటి అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది ఈ అందాల ముద్దుగుమ్మ. ఈ సినిమా కన్నడలో తెరకెక్కినప్పటికీ తెలుగులోకి డబ్ అయ్యింది. సప్త సాగరాలు దాటి
కన్నడ ఇండస్ట్రీలో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది ముద్దుగుమ్మ రుక్మిణి వసంత్. సప్తసముద్రాల దాటి అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది ఈ అందాల ముద్దుగుమ్మ. ఈ సినిమా కన్నడలో తెరకెక్కినప్పటికీ తెలుగులోకి డబ్ అయ్యింది. కన్నడ ఇండస్ట్రీలో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది ముద్దుగుమ్మ రుక్మిణి వసంత్. సప్తసముద్రాల దాటి అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది ఈ అందాల ముద్దుగుమ్మ. ఈ సినిమా కన్నడలో తెరకెక్కినప్పటికీ తెలుగులోకి డబ్ అయ్యింది. సప్త సాగరాలు దాటి సినిమాతో మంచి క్రేజ్ సంపాదించుకుంది. కన్నడలో వరుస సినిమాల్లో నటించిన ఈ బ్యూటీకి ఇప్పుడు తెలుగులో అవకాశాలు క్యూ కట్టాయి. ఒక్క సినిమాతోనే తెలుగువారి హృదయాలు గెలుచుకుంది ఈ అందాల భామ.సప్త సాగరాలు దాటి సినిమాతో మంచి క్రేజ్ సంపాదించుకుంది. కన్నడలో వరుస సినిమాల్లో నటించిన ఈ బ్యూటీకి ఇప్పుడు తెలుగులో అవకాశాలు క్యూ కట్టాయి. ఒక్క సినిమాతోనే తెలుగువారి హృదయాలు గెలుచుకుంది ఈ నిఖిల్ సరసన అప్పుడో ఇప్పుడో ఎప్పుడో మూవీతో తెలుగు తెరకు పరిచమయ్యింది. ఈ సినిమా సైలెంట్ గా వచ్చి వెళ్లిపోయింది. ఈ సినిమాతో రుక్మిణికి అంతగా గుర్తింపు రాలేదు. ప్రస్తుతం ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తున్న డ్రాగన్ (ప్రచారంలో ఉన్న టైటిల్ పేరు)లో నటిస్తుందని టాక్. నిఖిల్ సరసన అప్పుడో ఇప్పుడో ఎప్పుడో మూవీతో తెలుగు తెరకు పరిచమయ్యింది. ఈ సినిమా సైలెంట్ గా వచ్చి వెళ్లిపోయింది. ఈ సినిమాతో రుక్మిణికి అంతగా గుర్తింపు రాలేదు. ప్రస్తుతం ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తున్న డ్రాగన్ (ప్రచారంలో ఉన్న టైటిల్ పేరు)లో నటిస్తుందని టాక్.అలాగే ఇటీవలే కన్నడలో కాంతారా 1లో నటించింది. రిషబ్ శెట్టి హీరోగా నటించిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో తన అందంతో పాటు నటనతో కవ్వించింది. దాంతో ఒక్కసారిగా స్టార్ డమ్ సొంతం చేసుకుంది. అలాగే ఇటీవలే కన్నడలో కాంతారా 1లో నటించింది. రిషబ్ శెట్టి హీరోగా నటించిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో తన అందంతో పాటు నటనతో కవ్వించింది. దాంతో ఒక్కసారిగా స్టార్ డమ్ సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఎన్టీఆర్ సినిమాతో పాటు మరో తెలుగు సినిమాలోనూ ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. అలాగే సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది రుక్మిణి వసంత్. ప్రస్తుతం ఎన్టీఆర్ సినిమాతో పాటు మరో తెలుగు సినిమాలోనూ ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. అలాగే సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది రుక్మిణి వసంత్.

## ఆ మూవీ ఉదయ్ కిరణ్ చేయనని చెప్పేశాడు.



రవిబాబు దర్శకత్వంలో తరుణ్ హీరోగా తెరకెక్కిన "సోగ్గాడు" చిత్రం వెనుక ఆసక్తికరమైన విషయాలను రవిబాబు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఈ సినిమా మొదట తరుణ్, ఉదయ్ కిరణ్, ఆర్తి అగర్వాల్‌తో తీయాలని అనుకున్నట్లు ఆయన తెలిపారు. అయితే ఉదయ్ కిరణ్ చివరి నిమిషంలో సినిమా చేయనని చెప్పడంతో, ఆ పాత్ర కోసం జుగల్ హంసరాజ్‌ను ఎంపిక చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఈ మార్పు వల్ల కథలో మార్పులు చేయాల్సి వచ్చిందని.. హీరోయిన్ తరుణ్ వైపు వెళ్తుందని ప్రేక్షకులకు ముందే తెలిసిపోయిందని రవిబాబు అభిప్రాయపడ్డారు. అసలు క్లైమాక్స్‌లో, రైల్వే స్టేషన్‌లో రెండు వేర్వేరు దిశలకు వెళ్లే రైళ్లలో తరుణ్, ఉదయ్ కిరణ్ ఉండగా, హీరోయిన్ ఎటు వెళ్లాలో తెలియక మధ్యలో ఏడుస్తూ ఉండిపోతుంది.చివరకు తరుణ్ వైపు నుంచి ఒక గులాబీ పువ్వు ఆమె ముందు పడుతుంది. కానీ, మార్పుల వల్ల ఈ అసలు కథకు భిన్నంగా క్లైమాక్స్ ను సృష్టించాల్సి వచ్చింది. దీనివల్ల అసలు క్లైమాక్స్‌ను మార్చాల్సి వచ్చిందని ఆయన వివరించారు. ఉదయ్ కిరణ్ రిజెక్ట్ చేయడం తన సినీ జీవితంలో పశ్చాత్తాపాన్ని మిగిల్చిందన్నారు. "సోగ్గాడు" చిత్రం రూ. 2.75 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కి, శాటిలైట్ హక్కుల విక్రయం ద్వారా లాభాలను ఆర్జించి, కమర్షియల్‌గా సక్సెస్ సాధించిందని రవి బాబు స్పష్టం చేశారు. హిందీలో దీని రీమేక్ "అజబ్ ప్రేమ్ కీ గజబ్ కహానీ" కూడా విజయవంతమైంది. రవిబాబు తన వ్యక్తిగత జీవితం గురించి కూడా మాట్లాడారు. తన తండ్రి చలపతిరావుతో తనకున్న అనుబంధం చాలా పరిణతి చెందినదని.. రోజూ మాట్లాడుకుంటూ, ఒకరికొకరు విషయాలు పంచుకుంటూ ఉంటామని తెలిపారు.

## తొలి సినిమా పారితోషికంతో మోనాలిసా ఏం చేసిందో తెలిస్తే మెచ్చుకోక ఉండరు



మహా కుంభమేళాలో పూసల దండలు అమ్ముతూ ఒక్కసారిగా ఫేమస్ అయ్యింది మోనాలిసా. తన క్యూట్ లుకింగ్ తో సోషల్ మీడియా సంచలనంగా మారిపోయింది. ఇప్పుడీ బ్యూటీ సినిమాలు, యాడ్స్ కూడా చేస్తోంది. షూటింగులతో నిత్యం బిజీ బిజీగా ఉంటోంది. తాజాగా ఈ కుంభమేళా బ్యూటీ గురించి ఒక ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. అదేంటంటే.. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతిలో మొత్తం మూడు సినిమాలు ఉన్నాయి. అందులో ‘ ది డైరీ ఆఫ్ మణిపూర్’ మొదట ప్రేక్షకుల ముందుకు రానుంది. అంటే ఇదే ఆమెకు మొదటి సినిమా. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. త్వరలోనే ఈ మూవీ థియేటర్లలో రిలీజ్ కానుంది. కాగా తనకెంతో గుర్తింపు తీసుకొచ్చిన ప్రయాగ్‌రాజ్‌ను మళ్లీ సందర్శించింది మోనాలిసా. అక్కడ గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించింది. మహా కుంభమేళాలో దండలు అమ్ముతున్న రోజుల్లో తాను ఇంత దూరం వస్తానని కలలో కూడా ఊహించలేదని ఎమోషనల్ అయ్యింది. తనకు ఇంత అందమైన జీవితాన్ని అందించిన సమాజానికి తిరిగి ఇవ్వాలనే ఆలోచనతో ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. అదేంటంటే.. తన మొదటి మూవీ రెమ్యునరేషన్‌తో మధ్యప్రదేశ్‌లోని ఖార్గోన్ జిల్లాలో బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభించాలన్నదే తన కల అని మోనాలిసా తెలిపింది.‘ఈ ప్రాంతాల్లో అమ్మాయిలకు సరైన విద్యావకాశాలు లేవు. చదువుకోని బాలికలు జీవితంలో బాగా వెనుకబడిపోతున్నారు. బాలికల విద్య ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని నా నమ్మకం. అందుకే నా సంపాదనను వ్యక్తిగత సౌకర్యాల కోసం కాకుండా, భవిష్యత్ తరాల కోసం ఉపయోగించాలనుకుంటున్నాను ‘ అని చెప్పుకొచ్చింది మోనాలిసా. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి. మోనాలిసా తీసుకున్న ఈ నిర్ణయం పట్ల సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ముద్దుగుమ్మ మనసు అందమైనదే. ఇన్నాళ్లూ ఈ అమ్మాయినా మనం ట్రోల్ చేసింది?’ అని నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు.కాగా ఆ మధ్యన మోనాలిసాకు సంబంధించిన కొన్ని వీడియోలు నెట్టింట వైరలయ్యాయి. అందులో ఆమె లుక్స్, వాయిస్ డిఫరెంట్ గా ఉండడంతో కొందరు నెటిజన్లు ఈ బ్యూటీని బాగా ట్రోల్ చేశారు. అయితే అలాంటివేవీ పట్టించుకోకుండా తన లైఫ్ ను లీడ్ చేస్తోంది మోనాలిసా.

రి ద్ధి

## రాజా సాబ్ బ్యూటీ రిద్ధి కుమార్ అదరగొట్టిందిగా



కుమార్.. లవర్ సినిమాతో చలన చిత్ర అరంగేట్రం చేసింది. రాజ్ తరుణ్ సరసన కథానాయకిగా ఈ మూవీలో అందం, అభినయంతో కట్టిపడేసింది. చాలా కాలం గ్యాప్ తీసుకున్న తర్వాత ప్రభాస్ నటించిన రాధేశ్యామ్ సినిమాలో కీలకపాత్రలో కనిపించింది రిద్ధి .రిద్ధి కుమార్.. లవర్ సినిమాతో చలన చిత్ర అరంగేట్రం చేసింది. రాజ్ తరుణ్ సరసన కథానాయకిగా ఈ మూవీలో అందం, అభినయంతో కట్టిపడేసింది. చాలా కాలం గ్యాప్ తీసుకున్న తర్వాత ప్రభాస్ నటించిన రాధేశ్యామ్ సినిమాలో కీలకపాత్రలో కనిపించింది రిద్ధి.రిద్ధి కుమార్.. లవర్ సినిమాతో చలన చిత్ర అరంగేట్రం చేసింది. రాజ్ తరుణ్ సరసన కథానాయకిగా ఈ మూవీలో అందం, అభినయంతో కట్టిపడేసింది. చాలా కాలం గ్యాప్ తీసుకున్న తర్వాత ప్రభాస్ నటించిన రాధేశ్యామ్ సినిమాలో కీలకపాత్రలో కనిపించింది రిద్ధి.రాధేశ్యామ్ సినిమాలో ఒక చిన్న పాత్రలు తళుక్కున మెరిసింది ఈ ముద్దుగుమ్మ. ఇందులో అర్చరీ ప్లేయర్ గా కనిపించింది. ఆతర్వాత రీసెంట్ గా రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన రాజా సాబ్ సినిమాలో కనిపించి అలరించింది. రాధేశ్యామ్ సినిమాలో ఒక చిన్న పాత్రలు తళుక్కున మెరిసింది ఈ ముద్దుగుమ్మ. ఇందులో అర్చరీ ప్లేయర్ గా కనిపించింది. ఆతర్వాత రీసెంట్ గా రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన రాజా సాబ్ సినిమాలో కనిపించి అలరించింది. ఈ బ్యూటీ హిందీ, మరాఠీ, మళయాళ ఇలా చాలా భాషల్లో వెబ్ సిరీస్‌లలో నటించి మెప్పించింది. అంతే కాకుండా పలు సినిమాల్లో కీలక పాత్రల్లో కూడా నటించి మెప్పించింది. తన అందంతో నటనతో ఎంతో మంది అభిమానుల మనసు దోచుకుంది.ఈ బ్యూటీ హిందీ, మరాఠీ, మళయాళ ఇలా చాలా భాషల్లో వెబ్ సిరీస్‌లలో నటించి మెప్పించింది. అంతే కాకుండా పలు సినిమాల్లో కీలక పాత్రల్లో కూడా నటించి మెప్పించింది. తన అందంతో నటనతో ఎంతో మంది అభిమానుల మనసు దోచుకుంది.రాజా సాబ్ సినిమాలో తన అందాలతో మెప్పించింది ఈ అమ్మడు. ఈ సినిమా మిక్స్ టాక్ సొంతం చేసింది. దాంతో ఈ ముద్దుగుమ్మ ఆశలు అడియాశలయ్యాయి. రాజా సాబ్ సినిమా విజయం సాధించి ఉంటే ఈ అమ్మడు తెలుగులో స్టార్ డమ్ సొంతం చేసుకునేది. రాజా సాబ్ సినిమాలో తన అందాలతో మెప్పించింది ఈ అమ్మడు. ఈ సినిమా మిక్స్ టాక్ సొంతం చేసింది. దాంతో ఈ ముద్దుగుమ్మ ఆశలు అడియాశలయ్యాయి. రాజా సాబ్ సినిమా విజయం సాధించి ఉంటే ఈ అమ్మడు తెలుగులో స్టార్ డమ్ సొంతం చేసుకునేది.కానీ రాజా సాబ్ డివైడ్ టాక్ తెచ్చుకోవడంతో రిద్ధి కుమార్ ఆశలపై నీళ్లు చల్లినట్టైంది. ఇక సోషల్ మీడియాలో ఈ అమ్మడు తన ఫొటోలతో కవ్విస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు నెటిజన్స్ కు మతిపోగొడుతోంది. కానీ రాజా సాబ్ డివైడ్ టాక్ తెచ్చుకోవడంతో రిద్ధి కుమార్ ఆశలపై నీళ్లు చల్లినట్టైంది. ఇక సోషల్ మీడియాలో ఈ అమ్మడు తన ఫొటోలతో కవ్విస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు నెటిజన్స్ కు మతిపోగొడుతోంది.

## లగ్జరీకి కేరాఫ్‌గా స్టార్ హీరోహీరోయిన్లు.



వాలంటైన్స్ డే సందర్భంగా తన ప్రియతమ భార్యతో కలిసి షాపింగ్ వెళ్ళిన ఆయన.. తన కోటుపై ఒక చిన్న ఆభరణాన్ని ధరించారు. దూరం నుంచి చూస్తే కేవలం అలంకరణలా అనిపించే ఆ వస్తువు అసలు ధర తెలిస్తే మాత్రం సామాన్యుల గుండె ఆగిపోవాల్సిందే. ఒక లగ్జరీ కారు లేదా ఒక మధ్యతరగతి ఇల్లు కొనేంత ఖరీదు చేసే ఆ చిన్న బ్రూచ్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ప్రపంచ ప్రఖ్యాత బ్రాండ్ కు చెందిన ఆ అత్యంత అరుదైన ఆభరణం విశేషాలేంటి? నల్లటి దుస్తుల్లో మెరిసిపోయిన ఈ నవాబీ జంట షాపింగ్ హంగామా గురించి మరింత వివరంగా తెలుసుకుందాం..వాలంటైన్స్ డే షాపింగ్.వాలంటైన్స్ డే కి ముందు ముంబైలోని ప్రఖ్యాత ‘టిఫనీ & కో’ (ఱఅటటుబుఅ ఒ జుశీ.) బొటీక్‌లో సైఫ్ అలీ ఖాన్, కరీనా కపూర్ జంట సందడి చేశారు. షాపింగ్ ముగించుకుని బయటకు వస్తున్న సమయంలో కరీనా చేతిలో ఒక టిఫనీ బ్యాగ్ కనిపించగా, సైఫ్ అలీ ఖాన్ తన కోటుపై ఒక అద్భుతమైన బ్రూచ్ ధరించి కనిపించారు. నల్లటి దుస్తుల్లో ఉన్న సైఫ్ లుక్ కు ఆ మెరుస్తున్న బ్రూచ్ ఒక రాయల్ టచ్ ఇచ్చింది. విక్రమ్ వేద హీరో ఫ్యాషన్ సెన్స్ కు నెటిజన్లు ఫిదా అవుతున్నారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567